WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం 24 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 237
పేజీలు: 08 | వెల: రూ.2:00



## సల్వాజుడుంపై తీర్పు సుప్రీంది మాత్రమే

ఆ తీర్పు నేనే రాశాను కానీ, నా తీర్పు కాదు
దానిని హోంమంత్రి చదివితే బాగుంటుంది
ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్23(సాక్ష్యం): సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు.కేంద్ర హోంమంత్రితో

మిగతా 2 లో..



## తక్షణం యూరియా సరఫరా చేయండి

ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్23(సాక్ష్యం): రాష్టానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్టానికి రావాల్సిన యూరియా

మిగతా 2 లో..

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరపున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది.

# పార్టీ పరంగానే బీసీ రిజర్వేషన్లు

- స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత
- పార్టీ పరంగా 42శాతం బీసీకు సీట్ల కేటాయింపు
- బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి
- కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం
- ఓట్ల చోరీ లోగోను ఆవిష్కరించిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు
- ఓట్ల చోరీని అడ్డుకుందామని సీఎం పిలుపు



హైదరాబాద్,ఆగస్ట్ 23(సాక్ష్యం): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకున్న సందిగ్ధతకు ఎట్టకేలకు రేవంత్ రెడ్డి సర్కార్ తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్ లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ తన తరపున పోటీ చేసే అభ్యర్థుల్లో 42శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. శనివారం సాయంత్రం గాంధీభవన్ లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రంలో

మిగతా 2 లో..

# సీఎంలపై క్రిమినల్ కేసులు..

## 89 కేసులతో రేవంత్ రెడ్డి టాప్!

### దేశంలో 12 మందిపై క్రిమినల్ కేసులు ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఏడీఆర్ రిపోర్టు

న్యూఢిల్లీ,ఆగస్ట్23(సాక్ష్యం): దేశ రాజకీయాల్లో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న 30 మంది ముఖ్యమంత్రుల్లో ఏకంగా 12 మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్టు స్వయంగా ప్రకటించారు. ఈ సంచలన వివరాలను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స (ఏడీఆర్) సంస్థ తన తాజా నివేదికలో వెల్లడించింది. ఈ జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి 89 కేసులతో అగ్రస్థానంలో నిలవడం గమనార్హం. ఏడీఆర్ నివేదిక ప్రకారం రేవంత్ రెడ్డి తర్వాత తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌పై 47 కేసులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై 19 కేసులు ఉన్నాయని వారి అఫిడవిట్లలో పేర్కొన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై 13, ఝూర౦ండ్ సీఎం హేమంత్ సొరేన్‌పై 5, మహారాష్ట్ర

మిగతా 3 లో..

## గుట్టలుగుట్టలుగా నోట్ల కట్టలు

### కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో లభ్యం ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర అరెస్టు

న్యూఢిల్లీ,ఆగస్ట్23(సాక్ష్యం): అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలతో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర అరెస్టు అయ్యారు. శనివారం అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఓ ప్రకటనలో తెలియజేసింది. ఈ వార్త కర్ణాటకలో ఉన్న అధికార కాంగ్రెస్‌ను ఒక్కసారిగా కుదిపేసింది.

మిగతా 3 లో..

## హత్యలు.. అంతా కట్టు కథే

- ధర్మస్థలలో జరిగిందంతా తప్పుడు ప్రచారమే
- గుర్తించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- హత్యలపై ఫిర్యాదు చేసిన మాజీ ఉద్యోగి అరెస్ట్



న్యూఢిల్లీ,ఆగస్ట్23(సాక్ష్యం): ధర్మస్థలలో వందల మందిని హత్య చేశారని..తానే వాటిని కాల్చివేయడం లేదా పూడ్చి పెట్టడం చేశానని ఫిర్యాదు చేసిన చిన్నయ్య అలియాస్ చెన్న అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అబద్ధాలు చెప్పి.. తప్పుదోవ పట్టించాడని.. కుట్ర చేశాడని ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించింది. అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచింది. 2024 జూలైలో చెన్న పోలీస్ స్టేషన్‌లోకి ఒక పుర్రెను తీసుకువచ్చి, ధర్మస్థల లో " మహిళల శవాలు సహా వందలాది శవాలను పూడ్చివేయడానికి సహాయం చేశాను" అని పోలీసులకు చెప్పాడు. తనను పాపభావం వెంటాడుతోందని.. రక్షణ ఇస్తే స్థలాలు చెప్పి సాక్షిగా మారుతానని చెప్పాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. అతను గతంలో కొంత కాలం అక్కడ

మిగతా 3 లో..

# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

- ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ
- ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బీఆర్ఎస్
- ఫిరాయింపులపై ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ!
- వివరణ ఇవ్వాలని ఆదేశించిన అసెంబ్లీ స్పీకర్
- స్పీకర్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యేలకు నోటీసులు



సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఆలని కూడా బిఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

హైదరాబాద్,ఆగస్ట్ 23(సాక్ష్యం): ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీ–సుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటు–న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ

మిగతా 2 లో..

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

- అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు
- వివరాలు వెల్లడించిన సీపీ అవినాష్ మహంతి
- సహస్ర తల్లిదండ్రుల ఆందోళనతో ఉద్రిక్తత
- కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం
- హంతక బాలుడిని ఉరితీయాలని డిమాండ్




హైదరాబాద్,ఆగస్ట్23(సాక్ష్యం): ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు– నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు– సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు– నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు

మిగతా 2 లో..

## ఉపాధ్యాయుల మధ్య విభేదాలు

- వాటర్ ట్యాంక్ లో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు
- కలుషిత నీరు సేవించి 11మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత
- వెంటనే ఆస్పత్రికి తరలించడంతో తప్పిన ప్రాణాపాయం
- ఉపాధ్యాయుడు సహా నలుగురిని సస్పెండ్ చేసిన అధికారులు

హైదరాబాద్,ఆగస్ట్ 23(సాక్ష్యం): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన విద్యార్థుల అస్వస్థత ఘటన వెనుక అసలు కథ అందర్నీ షాక్ అయ్యేలా చేసింది.. ప్రభుత్వ ఉపాధ్యాయుల మధ్య విభేదాలే ఆ విద్యార్థుల ప్రాణాలకు ముప్పు తెచ్చినట్టు జిల్లా కలెక్టర్ పరిశీలనలో తేలింది.. విద్యార్థులు తాగే వాటర్ ట్యాంక్ లో

మిగతా 3 లో..

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి

- కమిషన్ నివేదిక ప్రకారం ముదుకు వెళ్ళాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్
- హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు
- ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిందే



హైదరాబాద్,ఆగస్ట్ 23(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన

మిగతా 3 లో..



## యూఎస్పీసీ ఉద్యోగుల మెరుపు మహాధర్నా

- పాత పెన్షన్ విధానం, ఏకీకృత రూల్స్ పై నిరసన
- ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై గళం
- రాష్ట్ర ప్రభుత్వం విశ్వసనీయత నిలుపుకోవాలి
- మహాధర్నాలో పలువురు వక్తలు డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్ 23(సాక్ష్యం): ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎసపీసీ) ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించి, రాష్ట్ర ప్రభుత్వం విశ్వసనీయత నిలుపుకోవాలని

మిగతా 3 లో..

సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
ఆదివారం 24 ఆగస్టు 2025



# సంపాదకీయం

## నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శత్రువు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన ఢిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

### దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు
### నాలాలను రక్షించంతో పాటు ఆక్రమణలు తొలగిస్తున్నాం
### హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,ఆగస్ట్23(సాక్ష్యం): హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు- చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు.



హైడ్రా ఏర్పాటు- తర్వాత ప్రభుత్వమే జిహెచ్ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు-నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ-ూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు. అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ- సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.



# పార్టీ పరంగానే బీసీ రిజర్వేషన్లు



మొదటిపేజీ తరువాయి..

బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ సర్కార్ రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో..ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసే ప్రజాతీర్పు కోరాలని సర్కార్ నిర్ణయించింది. రాష్ట్ర స్థాయిలో పెండింగ్ లో ఉన్న కమిటీల నిర్మాణంపై కూడా చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చిన తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చించినట్లు సమాచారం. బీసీ లకు విద్యా,ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు మంత్రి వర్గం లో ఆమోదించి అసెంబ్లీ లో బిల్ పాస్ చేసుకున్నామని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు విడిగా మరో బిల్ తీసుకొచ్చామని పీఏసీ సమావేశంలో రేవంత్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని.. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామన్నర్నా. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చాం..దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని అన్నారు. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీ లకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదు .. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశం పైన సుప్రీమ్ కోర్టు లో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని రేవంత్ తెలిపారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుంది.. విడిగా సుప్రీం కోర్టు కు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి బాగా సమయం పడుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి హామీ ఇచ్చి.. అలా అయితేనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ప్రచారం చేసి.. ఇప్పుడు పార్టీపరమైన రిజర్వేషన్లు అని అనడం ఏమిటని విపక్షాలు విరుచుకుపడే అవకాశం ఉంది. ఇతర పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాయో లేదో కానీ.. అధికారికంగా రిజర్వేషన్లు లేకుండా.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం అనే లెక్కలు వేయడం చాలా కష్టమంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఓట్ల చోరీ' లోగోను ఆవిష్కరించారు. ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలో ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను విడుదల చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీని అడ్డుకుందామని, రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతునిద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ



మొదటిపేజీ తరువాయి..

రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలించి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తున్నది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీ-సులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

మొదటిపేజీ తరువాయి..

నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు.

హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు.

చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు.

అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు.

ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు. కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. నిందితుడు మైనర్ అని చెప్పి కఠిన శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చంపాడని చెప్పడం సరికాదన్నారు. ఈ క్రమంలోనే బంధువులు, స్థానికులతో కలిసి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు జాతీయ రహదారిపై బాలిక తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. తమ కుమార్తెను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతడిని ఎన్‌కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. బాధితుల ఆందోళనతో కూకట్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు- చేసుకుంది. సహస్ర తల్లి రేణుక స్టేషన్ ఎదుట గుండెలవిసేలా రోదించారు. కూతుర్ని హత్య చేసినట్లు- ఆ అబ్బాయిని హత్య చేయాలి. నా మీద, నా భర్త మీద ఎన్నో ఆరోపణలు చేశారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని మేము చంపుకున్నామని నా మీద విమర్శలు చేశారు. నా కొడుకు ఆలోచన తీరు మారింది. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలని సహస్ర తల్లి వాపోయింది. ఆందోళన తీవ్రతరం కావడంతో సహస్ర తల్లిదండ్రులని, కుటుంబ సభ్యుల్ని పోలీసులు మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. నిరసనతో మూసాపేట్ నుంచి జేఎన్టీయూ వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. సహస్ర తల్లిదండ్రులు, ఆందోళనకారులతో పోలీసులు చర్చిస్తున్నారు. కచ్చితంగా న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో సహస్ర కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.




## తక్షణం యూరియా సరఫరా చేయండి

మొదటిపేజీ తరువాయి..

సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్సిఎల్ తెలంగాణసేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

## సల్వాజుడుంపై తీర్పు సుప్రీంది మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ-. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య ప్రక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు- ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు- గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

## యూరియాకోసం రైతుల అగచాట్లు

హైదరాబాద్,ఆగస్ట్23(సాక్ష్యం): దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తున్నది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రో సెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

## హత్యలు.. అంతా కట్టు కథే

మొదటిపేజీ తరువాయి..

పారిశుధ్య కార్మికునిగా పని చేశారు. ఆయన "విజిల్ బ్లోయర్"గా చెప్పుకుని ధర్మస్థల గ్రామంలో "సామూహిక బలాత్కారాలు, హత్యలు" జరిగాయని ఫిర్యాదుచేశాడు. శవాలను సామూహికంగా పూడ్చివేశామని చెప్పాడు. తనతో పాటు ఓ పుర్రెను కూడా సాక్ష్యంగా తీసుకు వచ్చాడు. దీంతో కర్ణాటకలో దుమారం రేగింది. అక్కడి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. ధర్మస్థలలో అతను చెప్పిన చోటల్లా తవ్వినా.. ఎక్కడా మానవ అవశేషాలు బయటపడలేదు. చివరికి తాను తప్పు చెప్పానని ఓ వ్యక్తి పుర్రెను ఇచ్చి .. అలా ఫిర్యాదు చేయమన్నాడని మాట మార్చారు. అలాగే.. తన కుమార్తె ధర్మస్థలకు వెళ్లి కనిపించలేదని ఆరోపణలు చేసిన సుజాత భట్ అనే మహిళ కూడా మాట మార్చారు . తనకు అసలు అనన్య పేరుతో కూతురు లేదని.. కేవలం ఓ వివాదం కారణంగా ఒత్తిడికి లోనై, అలా చెప్పాల్సి వచ్చిందని చెప్పింది. లక్షలాది మంది. భక్తులు వచ్చే ప్రాంతం కావడం.. అది ఓ ట్రస్ట్ అధీనంలో ఉండటంతోనే ఈ వివాదం అంతా ప్రారంభమయింది. ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి విచారణ చేస్తోంది. కానీ ఎక్కడా ఆ పని మనిషి చెప్పిన మానవ అవశేషాలు లభించలేదు. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లల అవశేషాలు లభించలేదు. ఒక్క పురుషుడికి సంబంధించిన అస్థిపంజరం మాత్రం నదీ తీరంలో లభించిందని చెప్పుకున్నారు. ఆ తరవాత ఎన్ని చోట్ల తవ్వకాలు జరిగినా బయటపడిందేమీ లేదు. కానీ ఈ ఆలయంపై జరిగిన తప్పుడు ప్రచారాలు జరిగాయి. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల వివాదంలో కీలక మలుపు చోటు చేసుకుంది. తాను అసలు గత పదేళ్లుగా కర్ణాటకలోనే లేనని.. వందల మందిని పాతి పెట్టినట్లుగా ఫిర్యాదు చేసిన వ్యక్తి రివర్స్ అయ్యాడు. ఓ వ్యక్తి తనతో అబద్దాలు చెప్పించాడని.. అతనే పుర్రెను కూడా ఇచ్చాడని రివర్స్ వాంగ్మూలం ఇచ్చాడు. దీంతో ఇప్పుడు ధర్మస్థల కథ మారింది. దేవుడిపై ఎంతో భక్తి ఉంటేనే .. ట్రస్ట్ ను నడుపుతారు. హెగ్డే కుటుంబం అధీనంలో ఉన్న ధర్మస్థలపై గతంలోనూ చాలా మంది వివాదాలు రేపే ప్రయత్నం చేశారు. దాన్నో రాజకీయ ఆయుధంగా మార్చేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు వస్తున్నాయి.

## యూపీఎస్పీసీ ఉద్యోగుల మెరుపు మహాధర్నా

మొదటిపేజీ తరువాయి..

పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఉపాధ్యాయులు అశించారని, వినతిపత్రాలు ఇస్తూ 20 నెలలుగా ఓపికతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మ్యానిఫెస్టో హామీలూ అమలు చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం విద్యా రంగ సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపినా సహించలేక సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేసిందని ఆరోపించారు. విద్యా శాఖలో ఎన్జీవోల జోక్యాన్ని నివారించాలని, కొత్త జిల్లాలకు డీఈవో, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈవో, కొత్త మండలాలకు ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. సీపీఎసను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని, పీఆర్‌సీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఐక్య పోరాటాలు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. ధర్నాలో యూఎసపీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, సీహెచ్ అనిల్ కుమార్, ఎం సోమయ్య ఏ వెంకట్, ఎన్ తిరుపతి, టీ లింగారెడ్డి, కొమ్ము రమేష్, ఎస్ హరికిషన్, జాడి రాజన్న, బీ కొండయ్య, వై విజయకుమార్, జాదవ్ వెంకట్రావు, మేడి చరణ్‌దాస్, దూడ రాజనర్సు బాబు మాట్లాడారు. భాగస్వామ్య సంఘాల నాయకులు, జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సహా ఐదువేల మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీలు ప్రొ. నాగేశ్వర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రొ.లక్ష్మీనారాయణ, అరుణోదయ విమలక్క, పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు ఎల్ అరుణమ్మ తదితరులు ధర్నాకు సంఘీభావం తెలిపారు.



## కాళేశ్వరంపై సీబీఐ విచారణ
# జరపాలి

మొదటిపేజీ తరువాయి..

అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు.



మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు.

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ డీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సీఎంలపై క్రిమినల్ కేసులు..

మొదటిపేజీ తరువాయి..

సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ లపై 4 చొప్పున కేసులు నమోదయ్యాయి. కేరళ సీఎం పినరయి విజయన్‌పై 2, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై ఒక క్రిమినల్ కేసు ఉన్నట్టు ఏడీఆర్ స్పష్టం చేసింది. కేవలం కేసుల సంఖ్యే కాకుండా వాటి తీవ్రత కూడా ఆందోళన కలిగించే అంశం. ఈ జాబితాలోని కనీసం 10 మంది ముఖ్యమంత్రులపై హత్యాయత్నం, కిడ్నాపింగ్, అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయని కూడా ఏడీఆర్ తన నివేదికలో తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నివేదికకు రాజకీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ఐదేళ్ల కంటే ఎక్కువ శిక్షపడే కేసుల్లో అరెస్టై 30 రోజులు జైల్లో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేలా కేంద్ర ప్రభుత్వం ఓ బిల్లును తీసుకువస్తున్న నేపథ్యంలో ఈ వివరాలు చర్చనీయాంశంగా మారాయి. కాగా, ఆయా ముఖ్యమంత్రులు తమ ఎన్నికల అఫిడవిట్లలో పొందుపరిచిన సమాచారం ఆధారంగానే తాము ఈ నివేదికను రూపొందించినట్టు ఏడీఆర్ స్పష్టం చేసింది.



## ఉపాధ్యాయుల మధ్య విభేదాలు

మొదటిపేజీ తరువాయి..



పురుగుల మందు కలిపినట్లుగా గుర్తించారు.. ఆ దారుణానికి ఒడిగట్టిన ఉపాధ్యాయుడు సహా నలుగురిని సస్పెండ్ చేశారు.. మరోవైపు పోలీస్ విచారణ కొనసాగుతోంది. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో జరిగింది.. శుక్రవారం కలుషిత మంచినీరు సేవించి 11 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది.పిల్లలు అస్వస్థత గురయ్యారని తెలియగానే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.. ఈ ఘటనపై ఆరా తీయడంతో అసలు కథ బయటపడింది. ఇదే పాఠశాలకు చెందిన రాజేందర్ అనే సైన్స్ ఉపాధ్యాయుడు మంచినీటిలో మోనో పురుగుల మందు కలపడంతో విద్యార్థులు ఆ నీటిని తాగి అస్వస్థతకు గురయ్యామని తెలిపారు. పంతులు మధ్య విభేదాల నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగానే పురుగుల మందు కలిపినట్లు గుర్తించారు. పంతుళ్ల మధ్య గొడవలతో తమను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు..తమను ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు..అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయుల మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని ఎమ్మెల్యేకి తెలిపారు. వాళ్ల మధ్య వ్యక్తిగత గొడవ కారణంగా రాజేందర్ అనే ఉపాధ్యాయుడు మంచినీటి ట్యాంకులో మోనో పురుగుల మందు కలిపి అనుమానం రాకుండా చేసేందుకు అనంతరం దాన్ని విద్యార్థుల దుప్పట్లపై చల్లాడని తెలిపారు.. చూసిన విద్యార్థులను బెదిరించి ఈ విషయం బయటికి చెప్తే కొడతానని హెచ్చరించాడని తెలిపారు. రాజేందర్ ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరి వైద్యసేవలు పొందుతున్నాడని తెలిపారు. విషయం బయటకి తెలియడంతో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , ఎస్పీ కిరణ్ కారే హాస్టల్‌ను తనిఖీ చేశారు.. ఈ ఘటన పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్‌తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరిని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.. ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదుచేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు.. ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అంతర్గత విబేధాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి హాస్టల్‌ను ప్రత్యేక అధికారులు, పోలీస్ సిబ్బందితో తనిఖీలుచేసి విద్యార్థులతో ముకాముఖి కావాలని, వారి సమస్యలను తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.

## యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్రాల హైడ్రామా

హైదరాబాద్,ఆగస్ట్23(సాక్ష్యం): రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు– చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్దం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు–లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు–లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు– గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు.

**NAME CHANGE**

I, NILESH KUMAR LOYA, S/o. GANESH LAL LOYA, R/o. 1306, Sapphire Block, Cyber homes, RVRG, Green Hills Road, Moosapet, Sanathnagar, Opp. IDL, Sanathnagar I.E, Hyderabad, Telangana- 500 018. I have changed my name NILESH LOYA (Old Name) to NILESH KUMAR LOYA (New Name) for all purposes.

## నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్,ఆగస్ట్23(సాక్ష్యం): ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌బీటీ– నగర్ మార్కెట్‌లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు.

## గుట్టలుగుట్టలుగా నోట్ల కట్టలు

మొదటిపేజీ తరువాయి..

కర్ణాటకలోని కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర పై ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో అతనికి చెందిన 30 ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా ఏకకాలంలో సోదాలు నిర్వహించారు ఈడీ అధికారులు. తగిన సమాచారం వచ్చాక గ్యాంగ్ టక్ లో ఉన్న ఎమ్మెల్యే వీరేంద్రని ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈడీ చేసిన తనిఖీల్లో లెక్కలో లేని ఎన్నో లక్షల రూపాయల డబ్బు, బంగారం బయటపడినట్లు తెలుస్తోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్వహించిన ఈ సోదాల్లో సుమారు రూ. 12 కోట్ల నగదు, రూ. 6 కోట్ల విలువైన బంగారం, రూ. 10 కోట్ల విలువైన వెండి వస్తువులను జప్తు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో కోటి రూపాయలకు పైగా విదేశీ కరెన్సీ కూడా ఉన్నట్లు సమాచారం. నాలుగు ఖరీదైన వాహనాలను ఈడీ అధికారులు సీజ్ చేశారు. వీటితో పాటు రెండు బ్యాంకు లాకర్లు, 17 బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు ఫ్రీజ్ చేశారు. ఈ బెట్టింగ్ కుంభకోణం దుబాయ్ కేంద్రం జరుగుతోందని ఈడీ అధికారులు నిర్ధారణకు వచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర సోదరుడు కేసీ తిప్పేస్వామి, కుమారుడు పృథ్వీ ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారాన్ని నడిపిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పలు గేమింగ్ వెబ్‌సైట్లను అతడు నిర్వహిస్తున్నట్లు ఈడీ అధికారులు అంటున్నారు.

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి


### ఢిల్లీలో జరిగిన సదస్సులో జైశంకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్23(సాక్ష్యం): రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు– వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు– ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ – టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్–అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు– కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు.

## పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాల్సిందే

### తల్లిదండ్రులకు హెచ్చరికలా మారిన సహస్ర హత్య కేసు

హైదరాబాద్,ఆగస్ట్ 23(సాక్ష్యం): సహస్ర హత్య కేసు తల్లిదండ్రులకు హెచ్చరికలా మారింది. ఒక మైనర్ ఇంతటి ఘోరానికి ఒడిగట్టడం వెనుక ఉన్న కారణాలను లోతుగా విశ్లేషించాలి. ఎందుకంటే ఈ కేసులో నిందితుడు తన నేర ప్రణాళికలను ఒక డైరీలో రాసుకోవడం చూస్తే, ఇది కేవలం క్షణికావేశంలో చేసిన నేరం కాదని అర్థమవుతోంది. ఇది అతనిలో ఉన్న తీవ్రమైన మానసిక రుగ్మతలకు సంకేతం. నిందితుడు ఓటీటీలో క్రైమ్ సిరీస్‌లు చూసి ఈ నేరానికి ప్రణాళిక వేసుకున్నాడు. అంటే పిల్లలు ఓటీటీలో ఎంత ప్రమాదకరమైన కంటెంట్ చూస్తున్నారో ఈ ఘటనతో మరోసారి వెలుగులోకి వచ్చింది.తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంత శ్రద్ధ పెట్టాలో కూడా సహస్ర హత్య కేసు తెలియజేస్తోంది. పోలీసుల విచారణలో వెల్లడైన విషయాలు కూడా దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. నిందితుడు స్కూల్‌కి కూడా సరిగ్గా వెళ్లేవాడు కాదని పోలీసుల విచారణలో తేలింది. నిజానికి చాలామంది తల్లిదండ్రులు పిల్లలు స్కూల్‌కి వెళ్తున్నారని భావిస్తారు. కానీ, వారు నిజంగా ఎక్కడికి వెళున్నారు, ఎవరితో ఉంటున్నారు, ఏం చేస్తున్నారు అనే విషయాలు గమనించాలంటున్నారు పోలీసులు.నిజానికి ఇలాంటి ఆలోచనలు రాత్రికి రాత్రే రావు%ô% పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టకపోతే మెల్లగా ఒక విధమైన మానసిక వికృతత్వానికి దారి తీస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు పిల్లలు ఏడుస్తున్నారనో%ô% భోజనం చేయడం లేదనో అడిగింది కొనిచేస్తుంటారు. కొన్నిసార్లు పిల్లల చేతిలో స్మార్ట్‌ఫోన్ పెట్టి వదిలేస్తారు. కానీ, ఆ ఫోన్‌లో వారు చూసే కంటెంట్ మెదళ్లను భయంకరంగా ప్రభావితం చేయవచ్చని నిపుణుల హెచ్చరిక. పిల్లలు ఏది మంచి, ఏది చెడు అని తెలుసుకునే లోపు, ఇంటర్నెట్‌లో కనిపించే హింసాత్మక కంటెంట్ వారి ఆలోచనలను కలుషితం చేస్తుంది. ఫోన్, ల్యాప్ టాప్, బైక్, కార్లు కావాలంటూ మొండిగా ఉన్న పిల్లలకు ముందే అర్థమయ్యేలా చెప్పి కంట్రోల్ చేయకపోతే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలకు దారి చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కేవలం బ్యాట్ కోసమే ఇదంతా జరిగిందంటే ఎవరూ నమ్మడంలేదు. పైగా ఇందులో బాలుడి తల్లిదండ్రుల పాత్రపైనా పలు అనుమానాలు వ్యక్తం చేస్తోంది బాధిత కుటుంబం. సహస్రను చంపిన బాలుడి వయసు కేవలం 15ఏళ్లు. పదోతరగతి. ఆ వయసులో పెద్ద కోరికలేముంటాయి. మహా అయితే మంచిబట్టలు, ఆడుకునే వస్తువులు, అప్పుడప్పుడు సినిమాలు, పిక్‌నిక్‌లు పేరెంట్స్‌తో కలిసి టూర్‌లు, ఇంతకుమించి ఏముంటాయి..కానీ ఆసరదాలూ కూడా తీర్చలేని స్థితిలో పేరెంట్స్ ఉంటే ఆబాలుడు హంతకుడే కావాలా..? లేదుగా..? కానీ కూకట్‌పల్లి బాలుడు హంతకుడిగా మారాడు.బాలుడి కోరికలు తీర్చే పొజిషన్‌లో అతడి కుటుంబం లేదు. అలాగనే బాలుడు ఏం చేస్తే దానికి తలూపడం తల్లిదండ్రులు చేస్తున్న పెద్ద తప్పు అంటున్నారు మానసిక నిపుణులు. కూకట్ పల్లి ఘటనలోనూ ఇదే జరిగింది. బాలుడు ఏం చేస్తున్నాడో తల్లిదండ్రులు పట్టించుకోలేదు. అసలు అతడి మానసిక పరిస్థితిపై ఆకుటుంబానికి ఓ అంచనా కూడా ఉన్నట్టు తెలుస్తోంది. బాలుడ్ని అతని తల్లి పదే పదే నువ్వేమైనా చేశావా అంటూ అడిగిందని..దానికి తనకేం తెలియదని బాలుడు బదులు కూడా ఇచ్చాడని పోలీసుల విచారణలో తెలిసింది. అంటే కన్నకొడుకును పేరెంట్స్ అనుమానంగా చూశారంటే..అతడి మానసిక పరిస్థితి ఎలా ఉందో ఆ తల్లిదండ్రులకు తెలిసే ఉండొచ్చని బాధిత కుటుంబం అంటోంది. బాలుడి దగ్గర ఓ ఫోనుంది. ఆఫోను కూడా తల్లిదండ్రులు కొనిచ్చింది కాదు. తనే కొనుక్కున్నానని పేరెంట్స్ చెప్పాడు. మరి చదుకునే పిల్లాడు ఫోన్ కొన్నాడంటే ఎలా కొన్నాడన్నది కూడా పేరెంట్స్ అడగలేదు. అంటే అతడ్ని పేరెంట్స్ వదిలేశారా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలోని క్రైమ్ సినిమాల ప్రభావం కూడా ఆబాలుడిపై ఉన్నట్లు పోలీసుల విచారణలో తెలిసింది. తీవ్రమైన హింసాత్మక సంఘటనలు బాలుడిపై తీవ్ర ప్రభావం చూపించిందని మానసిక నిపుణులు చెబుతున్నారు.



**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)

నం. 12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్, స్ట్రీట్ నం:1, తార్నాక, హైదరాబాద్ 500 017 టెలి: 040-27005553
web: www.canfinhomes.com CIN No : L85110KA1987PLC008699 ఇ-మెయిల్: taranaka@canfinhomes.com ఫోన్: 7625079156

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం) [(రూల్ 8(1)]**

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, కింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి **60 రోజులలోపు** ఒప్పంద రేట్ల వద్ద తదుపరి వడ్డీతో నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరుతూ ఈ క్రింది తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీలలో సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు సంబంధించి క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి అమౌంట్ | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ బి కిరణ్ కుమార్ తండ్రి బత్తుల సాయిలు (దరఖాస్తుదారు) & శ్రీమతి మేకల సాయి లక్ష్మీ భర్త బి కిరణ్ కుమార్ (సహ దరఖాస్తుదారు) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలంలో, పెద్ద అంబర్‌పేట్ మునిసిపాలిటీ కింద, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా పరిధిలో, పెద్ద అంబర్‌పేట్ రెవెన్యూ గ్రామంలో, పెద్ద అంబర్‌పేట్ వద్ద సర్వే నెం.309 & 320లో ప్లాట్ నం. 19వ తూర్పు భాగం, 185 చదరపు గజాలు లేదా 154.67 చదరపు మీటర్ల యొక్క యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: 25 వైడ్ రోడ్ దక్షిణం: ప్లాట్ నెం.20 తూర్పు: ప్లాట్ నెం.13-ఎ వెస్ట్: ప్లాట్ నెం.19 వెస్ట్ పార్ట్ | 09-06-2025 | రూ.20,91,529/- (రూపాయలు ఇరవై లక్షల తొంభై ఒక వెయ్యి ఐదు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) మరియు దానిపై వడ్డీ | 21-08-2025 |
| 2 | శ్రీమతి నార్ల శారధ భర్త నార్ల నరేష్ కుమార్ (దరఖాస్తుదారు) & శ్రీ నార్ల నరేష్ కుమార్ తండ్రి నార్ల బయ్యన (సహ దరఖాస్తుదారుడు) | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్‌ఆర్‌ఓ ఘట్‌కేసర్ క్రింద, ఘట్‌కేసర్ మండలం, ఘట్‌కేసర్ గ్రామం & మునిసిపాలిటీ వద్ద సర్వే నెం.120, 121 & 122లో నివాస స్థలం నెం.347 దక్షిణ భాగం, 50 చదరపు గజాలు & ప్లాట్ నెం.348 ఉత్తర భాగం 100 చదరపు గజాలు, మొత్తం కొలతలు 150 చదరపు గజాలు లేదా 125.4 చదరపు మీటర్ల యొక్క యావత్తు మరియు సరిహద్దు:- ఉత్తరం: ప్లాట్ నెం.347 ఉత్తర భాగం దక్షిణం: ప్లాట్ నెం.348 దక్షిణ భాగం తూర్పు: ప్లాట్ నెం.361 & 362, పశ్చిమం:25 వైడ్ రోడ్డు | 09-06-2025 | రూ.51,38,332/- (రూపాయలు యాభై ఒక లక్షల ముప్పై ఎనిమిది వేల మూడు వందల ఇరవై రెండు మాత్రమే) మరియు దానిపై వడ్డీ. | 20-08-2025 |

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జీకి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

తేదీ: 23-08-2025, ప్రదేశం: తార్నాక సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)

1-7-96/2, మొదటి అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్ట్, ఎ.ఎస్.రావు నగర్, హైదరాబాద్-500062, టి.ఎస్. టెలి నం: 7625079248
రిజిస్టర్డ్ ఆఫీస్: బసవన్‌గుడి, బెంగళూరు 560004, ఇమెయిల్: asraonagar@canfinhomes.com, CIN No : L85110KA1987PLC008699.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం) [(రూల్ 8(1)]**

కింద సంతకందారు, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, కింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి **60 రోజులలోపు** ఒప్పంద రేట్ల వద్ద తదుపరి వడ్డీతో నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరుతూ ఈ క్రింది తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీలలో సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు సంబంధించి క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి అమౌంట్ | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి బొబ్బిలి నీరజ భర్త శ్రీ బొబ్బిలి సతీష్ కుమార్ మరియు శ్రీ బొబ్బిలి సతీష్ కుమార్ తండ్రి శ్రీ సత్యనారాయణ రావు | మేడ్చల్-మల్కాజ్‌గిరి(D), అల్వాల్ మండలం, మల్కాజ్‌గిరి సర్కిల్‌లోని GHMC పరిధిలో యాప్రాల్ గ్రామంలో సర్వే నెం. 150,151,152 మరియు 154లో, రెండవ అంతస్తు, ప్రాంగణం నెం.5-9-278/57 (PTIN నం. 1280571041), పశ్చిమ భాగంలోని ప్లాట్ నెం. 57, 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 50.53 చదరపు గజాలు లేదా 42.24 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, మొత్తం 151.60 చదరపు గజాల విస్తీర్ణంలో, విభజించబడని భూమి వాటాతో, మరియు సరిహద్దులుగా : **భూమి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 53, దక్షిణం: 30 అడుగుల రోడ్డు, తూర్పు: ప్లాట్ నం 58, పశ్చిమం: ప్లాట్ నం 57 లో భాగం. **ఫ్లోర్ సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై. | 02-06-2025 | రూ. 34,88,403/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల మూడు మాత్రమే) మరియు దానిపై వడ్డీ | 20-08-2025 |
| 2 | శ్రీ ఆర్.వినోద్ కుమార్ తండ్రి రఘువీర్ యాదవ్ మరియు శ్రీమతి నారాయణ్ నందిని తండ్రి శ్రీ నారాయణ్ సేథ్ | తెలంగాణలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని సరస్వతి నగర్ కాలనీలో వైష్ణవి ఆర్కేడ్ కాంప్లెక్స్, 1 అంతస్తులో ఉన్న 990 చదరపు అడుగుల విస్తీర్ణంలో (సాధారణ ప్రాంతాలతో సహా) నిర్మించబడిన విస్తీర్ణంతో పాటు 20 చదరపు గజాల విస్తీర్ణంలో లేదా 16.72 చదరపు మీటర్లకు సమానమైన (155.5 చదరపు గజాలలో) విభజించబడని భూమితో మరియు వీటి సరిహద్దులు:- **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: మార్గం, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నంబర్ 106, పశ్చిమం: ఓపెన్ టు స్కై. | 02-06-2025 | రూ. 25,97,744/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల నలభై నాలుగు మాత్రమే) మరియు దానిపై వడ్డీ | 20-08-2025 |
| 3 | శ్రీ గిరి సంకల్ప్ రాజ్ తండ్రి శ్రీ గిరి సాయి రాజ్ మరియు శ్రీ సాయి రాజ్ గిరి తండ్రి శ్రీ జి. బాలయ్య | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిర్ జిల్లా, మల్కాజ్‌గిరి మండలం, మల్కాజ్‌గిరి సర్కిల్‌లోని GHMC కింద, మారుతి నగర్, మల్కాజ్‌గిరి వద్ద సర్వే నెం. 909/1, 2లో ఇంటి నంబర్ 4-107 మరియు 108 (PTI నంబర్ 1170102032) యొక్క భాగం, ప్లాట్ నంబర్ 30లో, మొత్తం 400 చదరపు గజాల విస్తీర్ణంలో 200 చదరపు గజాలు లేదా 167.20 చదరపు మీటర్ల యావత్తు మరియు సరిహద్దులు:-ఉత్తరం: ప్లాట్ నంబర్ 31లో ఇల్లు దక్షిణం : 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఇం.నం. 4-107 మరియు 108, పడమర: ప్లాట్ నంబర్ 29లోని ఇల్లు | 02-06-2025 | రూ. 35,41,667/- (రూరపాయలు ముప్పై ఐదు లక్షల నలభై ఒక వేల ఆరు వందల అరవై ఏడు మాత్రమే) మరియు దానిపై వడ్డీ | 20-08-2025 |
| 4 | శ్రీ కె. రమణ సుందరి తండ్రి శ్రీ కె. పేర్రాజు | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర(M), దమ్మాయిగూడ గ్రామం మరియు మునిసిపాలిటీ,H/o నాగారం గ్రామం, వీవర్స్ కాలనీ, భావన నగర్, వద్ద సర్వే నెం. 388,407 మరియు 408లో ప్లాట్ నంబర్ 1639 భాగం (దక్షిణం వైపు), 80.0 చదరపు గజాలు లేదా 66.88 చదరపు మీటర్లు (160.0 చదరపు గజాలలో), ఉంది మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు:- ఉత్తరం: ప్లాట్ నంబర్ 1639 భాగం (ఉత్తరం వైపు), దక్షిణం: ప్లాట్ నెం 1638, తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం 1636/E. | 02-06-2025 | రూ. 27,68,510/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల పది మాత్రమే) మరియు దానిపై వడ్డీ | 20-08-2025 |

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జీకి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

తేదీ: 23-08-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి -సీఐ మన్మధ కుమార్

### బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు.

చౌటుప్పల్ ఆగస్టు 23( సాక్ష్యం )
రోడ్డు ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరం అవుతున్న నేపథ్యంలో అటువంటి వారికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపారు. శనివారం పురపాలక కేంద్రం గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్






కళాశాలలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క పూర్వపు చీఫ్ ప్రకాష్ మణి దాదీ 18వ పుణ్య తిథి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమందికి ప్రాణదాతలు చేసిన వారు అవుతారని అన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భార్గవ్, బ్రహ్మ కుమారిస్ సెంటర్ ఇన్చార్జ్ స్వర్ణలత, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపక బృందం, వాలంటరీస్ ముత్యాలు, లక్ష్మి,మురళి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నిధులు మంజూరు

### పనులను ప్రారంభించిన ఎర్నేని వెంకటరత్నం బాబు

కోదాడ ఆగస్టు 23 (సాక్ష్యం)
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పట్టణాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం



బాబు అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో ఒకటవ వార్డులో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే నిధులు ద్వారా మంజూరైన 3 లక్షల రూపాయల తో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం బాబు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు.ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేపడుతున్నారని అన్నారు. సిసి రోడ్డు నిర్మాణాలు నూతన గ్రామ పంచాయతీ నిర్మాణాలు, అంగన్వాడీ భవనాలు, ఇలా ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యాలయాలు గ్రామాలలో నిర్మిస్తున్నారని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారథ్యంలో కోదాడ మున్సిపాలిటీ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల సత్యనారాయణ, ముస్తఫా, నిజం కృష్ణబాబు,వీరబాబు,జానీ,వెంకన్న రఫీ ప్రసాద్,కృష్ణారావు, లక్ష్మి, పున్నమ్మ,బొబ్బమ్మ ,రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

### గణేష్ నవరాత్రి ఉత్సవ శాంతి సంఘ సమావేశంలోపాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 23 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో పోలీస్ వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీ మీటింగ్లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ డిఎస్పి రాజశేఖర్ రాజు గణేష్ నవరాత్రి ఉత్సవాల శాంతి సంఘ సమావేశంలో



మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరు ఆహ్లాద వాతావరణంలో భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు అలాగే రాత్రి వేళల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు గణేష్ కమిటీ వారు తప్పకుండా సమీప పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తీసుకోవాలని అన్నారు అన్ని కులాలు, మతాలు కలిసి మెలసి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ డీఎస్పీ రాజశేఖర్ రాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి బి ఎల్ ఆర్ బ్రదర్స్ గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం.

చౌటుప్పల్ ఆగస్టు 23 (సాక్ష్యం)
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న



కొండూరు రోడ్డులోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో శ్రావణమాస ముగింపు ఉత్సవాలను మహిళా భక్తులతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు దేవస్థానం అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ భక్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ.. శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని నెల రోజులు దేవాలయంలో ప్రతినిత్యం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి శుక్రవారం కుంకుమార్చన, మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించామని తెలిపారు . అనంతరం చౌటుప్పల్



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, గుర్రం వెంకటేష్, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, ఉప్పల కృష్ణ - కుసుమ దంపతులు, మంచి కంటి భాస్కర్ గుప్త - ప్రమీల, దంపతులు, సుర్వి నరసింహ గౌడ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని



మంజుల, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాచేపల్లి రాజు నాంపల్లి శ్రీనివాస్ దాచేపల్లి శ్రీను, కంశెట్టి వెంకన్న, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ పద్మ దంపతులు, కొసనం రాంరెడ్డి అనురాధ దంపతులు, బుడిగ బాలకృష్ణ , గుజ్జుల రవీందర్ రెడ్డి, వి ఎల్ కె శ్రీనివాస్ గుప్తా, సింగర్ కొండ శ్రీనివాస్, సముద్రాల వాణి, ఉప్పల కేదార్నాథ్, వీరమల్ల సూర్యనారాయణ, దాడి పద్మ, కీర్తన, పోలోజు జ్యోతి, నిమ్మల ఆండాలు, కాసుల కౌసల్య, వర్కాల మంజుల, పబ్బు మౌనిక, రాజపేట శ్రీలత, బొడ్డు నిర్మల, అరుణ భూపాల్ చారి, మహిళా భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

### - సీఐ మన్మధ కుమార్

చౌటుప్పల్ ఆగస్టు 23 (సాక్ష్యం)
విద్యార్థి దశలోనే బంగారు భవిష్యత్తుకు




బాటలు వేసుకోవాలని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ అన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు, చౌటుప్పల్ డివిజన్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గల గాంధీ పార్క్ లో ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహిళ సాధికారత అభివృద్ధి కేంద్రం వారి సహకారంతో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని మిస్ యూస్ చేయవద్దని, ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దని, గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్లైన్లో చాట్ చేయొద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. షీ టీమ్స్, గంజాయి, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, అదేవిధంగా ఎం ఆధార్ గురించి, పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితిలో మహిళలు టీ ఆప్స్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్-1930, 100 నెంబర్ ద్వారా, మహిళలు 181 నెంబర్ కూడా సమాచారం అందించాలని సూచించారు.




వారి పేర్లు గోప్యంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకొని చదువుకున్న పాఠశాలకు, ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భార్గవ్, మహిళ సాధికారత అభివృద్ధి కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ శ్రీవాణి, డిస్క్ ఆఫీసర్ ప్రియాంక, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, శ్రీ చైతన్య పారామెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం, తదితర విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా అభిషేక పూజలు

చౌటుప్పల్ ఆగస్టు 23 (సాక్ష్యం)
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏరియాలోని మారుతీ నగర్ కాలనీలోని శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాస ముగింపు శనివారాన్ని పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ వ్యవస్థాపక కుటుంబీకులైన ముత్యాల సత్తిరెడ్డి, ముత్యాల లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ముత్యాల మోహన్ రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, ముత్యాల హనుమంత రెడ్డి,



ముత్యాల రామ నరసమ్మ, ముత్యాల పుష్పలత, ముత్యాల ధనలక్ష్మి, సామెడి రాఘవరెడ్డిలు అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుమాండ్ల ఆంజనేయస్వామి ఆలయం ఎంతో మహిమ కలిగిన ఆలయమన్నారు. కోరిన కోరికలను నెరవేరుస్తూ ఆంజనేయ స్వామి భక్తుల హృదయాలలో నిలిచిపోయిందన్నారు. ఆలయ అభివృద్ధికి ఇకపై కూడా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. భక్తులు సైతం భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస చారి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్ గుప్త, మాజీ కౌన్సిలర్లు దండ అరుణ్ కుమార్, పోలోజు శ్రీధర్ బాబు, బొడిగె బాలకృష్ణ, ఆలయ ప్రతినిధులు గోశిక బిక్షపతి, నామని వీరేశం, ఎన్నం బాలరాజు, కలకుంట్ల శివ, కర్నాటి జనార్ధన్, అనమోని చంద్రయ్య, కొలను రామదాసు, తిరందాసు జగన్నాథ్, బొడిగ భాస్కర్, గోశిక ప్రభాకర్, సుంకి రవి, గుర్రం బాలరాజు, అనంతుల నరసింహ, నల్ల జంగయ్య, రాము, గర్దాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

### - జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి

చౌటుప్పల్ ఆగస్టు 23 (సాక్ష్యం)
ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,



నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా శనివారం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా సాగిందన్నారు. మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ ప్రజాపోరాటాలను విస్తృతం చేసారని, 2012నుంచి 2019వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా 1998, 2004సంవత్సరాలలో 2పర్యాయలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొందించడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్ లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించారని, ఆయన ఎంపీగా ఉన్న సమయంలో డిండి, నక్కలగండి ఎత్తిపోతల సాధన కోసం పాదయాత్ర చేశారన్నారు. ఆయన ఉపన్యాసాలు శత్రువును సైతం మెప్పించేలా ఉండేవని, అలాంటి నాయకుడు నేడు మన మధ్య లేకపోడం సిపిఐ పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి లోటన్నారు. ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలన్నారు. సురవరం పార్థీవదేహాన్ని హైదరాబాదులో హిమాయత్ నగర్ లో ముగ్దుమ్ భవన్ కు నేడు (ఆదివారం) ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రముఖుల, ప్రజల, పార్టీ కార్యకర్తల సందర్శనార్థం ఉంచుతారన్నారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో ర్యాలీగా బయలుదేరి గాంధీ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల పరిశోధనార్థం అప్పజెపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ళ మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, బోయ మంకులు, నీళ్ల బిక్షపతి, రెహమాన్, బెదరకోట యాదయ్య, గంగనబోయిన నర్సింహ్మా, ఉబ్బు దర్శన్, మేడి మహేష్, కే ఈశ్వర్, స్వామి, ఆరుట్ల బాబు, బి యాదయ్య, తిరిగి సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి గ్రామవాసికి డాక్టరేట్ పట్టా

మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 23(సాక్ష్యంన్యూస్)
ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జరిగిన "84వ స్నాతకోత్సవం" సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ్ , వీసీ కుమార్ మొగులం చేతుల మీదగా నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం ఎర్రబెల్లి గ్రామ వాసి వట్టికోటి ప్రవీణ్ తండ్రివట్టికోటి



సత్యనారాయణ, ఎన్విరాన్మెంటల్ సైన్స్ లో డా. సయ్యదా అజీమ్ ఉన్నిసా పర్యవేక్షణ లో డాక్టరేట్ పట్టా సాధించారు . ఈ సందర్భంగా వట్టికోటి ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్విరాన్మెంటల్ సైన్స్ డాక్టరేట్ పట్టా పొందడం ఎంతో సంతోషంగా ఉంది .నాకు సహకరించిన అధ్యాపక బృందానికి నా తల్లిదండ్రులకు మరియు నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు.

# గ్రౌండ్లో బురద.. ఆడుకోవడం ఎలా..

### పాఠశాల గ్రౌండ్ ను.. బస్టాండ్ వలె చూస్తున్నారు

### కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఆవేదన

నారాయణ ఖేడ్ ఆగస్టు 23( సాక్ష్యం న్యూస్ )
మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే కురిసిన



భారీ వర్షాలకు పాఠశాల గ్రౌండ్లో బురద చేరి ఆడుకోవడానికి ఇబ్బందిగా ఉందని చెప్తున్నారు. సాయంత్రం అయితే చాలు చుట్టు పక్కల వాళ్ళు బస్ స్టాండ్ వలె గ్రౌండ్ లో సిగరెట్ తాగుతూ...వాహనాలు ఆపుతున్నారని విద్యార్థులు అంటున్నారు. గ్రౌండ్లో ఆడుకోవడానికి వెళ్లి విద్యార్థులు గాయాల పాలయ్యారని, ఉండడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అంటున్నారు. ప్రభుత్వం స్పందించి.. పాఠశాలకు గ్రౌండ్ శుభ్రం చేయించాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరుతున్నారు...

రైతులను ఒప్పించి బడి దారికి పరిష్కారం చూపిన

## డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట శివారు మంచ్య తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించి రైతులతో మాట్లాడి బడి దారికి మార్గం చూపెట్టిన డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్.ప్రాథమిక పాఠశాలలో దాదాపు 22 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న తరుణంలో వారికి పాఠశాలకు రావడానికి మార్గం లేక అనేక అవస్థలు పడుతున్నారని డిఎస్ఎఫ్ఐ నేతలకు సమాచారం రాగా వెంటనే ఆ తండా పాఠశాలకు వెళ్లడం జరిగింది. పొలం గట్టే విద్యార్థులకు దారిగా మారిందని వర్షం వస్తే పిల్లలు కింద పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి 4 ఫీట్ల రోడ్డును ఇవ్వాలని కోరగా రైతులు అంగీకరించారు. అదే సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి ఈ ఓ రవీందర్ రెడ్డితో మాట్లాడి తక్షణమే ఆ పాఠశాలకు రోడ్డు శాంక్షన్ చేయాలని కోరగా, డీఈవో సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడి కచ్చితంగా సమస్య పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.డాక్టర్ వివేక్ తో పాటు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర వీరభద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెలోత్ సాయికుమార్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్యప్రకాష్, కోర్ కమిటీ సభ్యులు ఎర్ర దిలీప్, డాక్టర్ వివేక్ వ్యక్తిగత సహాయకుడు శివ వర్మ, దేవరశెట్టి శ్రీశైలం, సూరబోయిన ప్రవీణ్ కుమార్, డిఎస్ఎఫ్ఐ నేతలు రమేష్, ఎర్ర నితీష్, లేవి జియాన్ చరణ్, మురళి, విష్ణు, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ప్రాథమిక హక్కులు అమలు కావడం లేదు

– ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్



**సికింద్రాబాద్, ఆగస్టు 23 (సాక్ష్యం)...** కుల, మత, ప్రాంత, లింగ బేధాలు లేకుండా ప్రపంచ మానవులందరికీ సమాన హక్కులను అందించడమే ప్రపంచ మానవ హక్కుల ఒడంబడిక లక్ష్యమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐఎన్హెచ్ఆర్పీసీ) ప్రజల మధ్య అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మెకాస్టార్ ఆడిటోరియంలో ఐఎన్హెచ్ఆర్పీసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ సదస్సుకు బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ దళితులు, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు నిరంతరం పనిచేస్తోందని చెప్పారు. గౌరవ అతిథిగా హాజరైన ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ లా మాజీ డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో ఉన్న కులవివక్షత కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళల మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి హక్కులను పరిరక్షించేందుకు అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారని చెప్పారు. కానీ పాలకులు బహుజనుల హక్కుల పరిరక్షణలో విఫలమయ్యారని విమర్శించారు. సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా భారత ప్రజలందరి మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమాలు కొనసాగాలని పిలుపునిచ్చారు. దీనికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్హెచ్ఆర్పీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నవోదయ సిద్దు, ప్రొఫెసర్ స్వామిదాస్, సైదులాబాబు, క్రాంతికిరణ్, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ రెడ్డి నివాళులు అర్పించిన మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని కార్గిల్ సెంటర్ కి చెందిన నల్లు సుభాష్ రెడ్డి మరణించగా, వారి నివాసానికి చేరుకొని సుభాష్ రెడ్డి బౌతికాయనికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి,డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు, శ్రీమతి సత్యవతి రాథోడ్. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు మన్యు ప్యాట్నీ,బొడ శ్రీను నాయక్,కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి,బొమ్మకంటి వెంకట్ గౌడ్,మెట్టు మధు, తుమ్మ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్ట అందుకున్న సుధారాణి

– ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84 స్నాతకోత్సవం



**అలంపూర్ డివిజన్ ఆగస్టు 23 (సాక్ష్యంన్యూస్)** గవర్నర్ సమక్షంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్ట అందుకున్న కే.సుధారాణి జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం యక్తాపూర్ గ్రామంకు చెందిన కే.సుధా రాణి ఎం.యేసుపు ఎం.భాగ్యమ్మల మూడో కుమార్తె ఆమె మేలచెరువు గ్రామంలో ప్రాథమిక విద్య గద్వాల్ లో పదవ తరగతి పూర్తి చేసి రాయలసీమ యూనివర్సిటీలో డిగ్రీ మరియు ఉస్మానియా యూనివర్సిటీ లయోలా కాలేజీలో పీజీ పూర్తి చేశారు జెనెటిక్స్ బయోటెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్ ఏ. రోజా రాణి పర్యవేక్షణలో క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫైటో ఎక్స్ట్రాక్ట్ ఫర్ యాంటీ ఎపిలెప్సీ యాక్టివిటీ ఆఫ్ ఆకలిఫా ఇండికా అనే పరిశోధన అంశంపై పరిశోధనలు చేశారు.కే సుధా రాణి మాట్లాడుతూ ఎపిలెప్సీ వ్యాధిని తగ్గించడానికి భారత దేశంలో ఉండే ఔషధ మొక్కలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు భవిష్యత్ లో ఇంకా ఎపిలెప్సీ వ్యాధి పై పరిశోధనలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని తన లక్ష్యం అని డాక్టర్ కే.సుధా రాణి తెలిపారు డాక్టరేట్ సాధించడానికి తన తల్లి దండ్రులు కృషి మరువలేనిది అని డాక్టర్ కే.సుధా రాణి అన్నారు. డాక్టరేట్ గా పట్టపొందుకున్న సందర్భంగా సుధారాణిని తల్లి దండ్రులు మరియు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అభినందించారు.

# పాఠశాలకు లైబ్రరీ బుక్స్, ర్యాక్ బహుకరణ

– పాఠశాల అభివృద్ధికి గుర్రం వెంకన్న గౌడ్ సేవలు అభినందనీయం – కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మంద జయ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (సాక్ష్యంన్యూస్)** – మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం వెంకన్న గౌడ్,పాఠశాల అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయం అని చిలంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంద జయ,జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రాంపురం ప్రధానోపాధ్యాయులు శశిధర్ అన్నారు, తాను పనిచేస్తున్న పాఠశాలలో బడి బాటలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో సహ ఉపాధ్యాయుల సహకారంతో 32 మంది నూతన విద్యార్థుల ను పాఠశాలలో చేర్చడం తో ప్రస్తుతం 72 మంది విద్యార్థుల ను తీసుకురావడం జరిగిందని, విద్యార్థుల అవసరాలను తీర్చడానికి గ్రామ పెద్దలను కలుస్తూ వారి ద్వారా పిల్లలకు అవసరమయ్యే సామాగ్రిని సమకూరుస్తున్నారు,ఈరోజు విద్యార్థుల రీడింగ్ కోసం లైబ్రరీ పుస్తకాలను భద్రపరచడానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు రామసహాయం విష్ణువర్ధన్ రెడ్డి ద్వారా ర్యాక్ ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పక్షాన విష్ణువర్ధన్ రెడ్డి కి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిల్లంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంద జయ,స్థానిక రాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్ తో కలిసి మాట్లాడుతూ గుర్రం వెంకన్న గౌడ్ ఎప్పుడూ పిల్లల గురించి ఆలోచించడం మరియు పిల్లల అవసరాల ను తీర్చడానికి వివిధ రకాల పద్ధతులు ఆలంబిస్తూ అందరినీ కలుస్తూ పాఠశాలల అభివృద్ధి పథంలో తీసుకపోవడం కోసం తన వంతు కృషి చేస్తున్నారు అని, ఇది ఎంతో మంచి శుభ పరిణామం అని రాబోయే కాలంలో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని అభినందిస్తూ పిల్లలందరికీ ఆశీస్సులు అందజేశారు,ఈ సందర్భంగా లైబ్రరీ బుక్స్ భద్రపరచడానికి విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన ర్యాకును కాంప్లెక్స్ హెచ్ఎం జయ, హెచ్ఎం శశిధర్ చేతుల మీదుగా అందుకున్నారు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా పాఠశాలకు ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన మొదటి రోజు నుండి మొదలుకొని ఇప్పటివరకు పిల్లల అవసరాలు తీర్చడానికి, పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు వెంకన్న ని తోటి ఉపాద్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు, ధాత విష్ణువర్ధన్ రెడ్డి ని ప్రధానోపాధ్యాయులు వెంకన్న మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల పాఠశాల గణిత ఉపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య,ప్రాథమిక పాఠశాల రాంపురం ఉపాధ్యాయ బృందం కనకం గణేష్, శ్రీధర్, రాజేశ్వరి,క్రాంతి మేడం, విద్యార్థుల తల్లిదండ్రులు,బందు పరశురాములు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాలు కృషిచేయాలి

– ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డైట్ మెనూను పక్కాగా అమలుచేయాలి

– ప్రభుత్వ వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (సాక్ష్యం న్యూస్ )** కలెక్టర్ శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఫార్మసీ కాలేజ్ అనంతరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహబూబాబాద్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సందర్శించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి నూతన టెక్నాలజీ ఉపయోగించి, సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించుటకు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు, జిల్లా కలెక్టర్,సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి, ఉపాధ్యాయ వృత్తి అని, ప్రతి ఒక్కరు విద్యాసంస్థల నుండి భావి భారత పౌరులుగా బయటకి వస్తారని,అందులో కీలకపాత్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉంటుందని అన్నారు,ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ద్వారా అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాసంస్థలలో పిల్లలకు రుచికరమైన ఆహారం అందుతుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువులపై దృష్టి పెట్టడం జరుగుతుందని మంచి ఉద్దేశంతో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మేధస్సును వెలికి తీసి వారిని ప్రతి సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు, మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యా సంస్థలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు, ఈ సందర్భంగా వారు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూమ్ తదితర ప్రదేశాల పరిసరాలను పరిశీలించారు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు, మండలాల ప్రత్యేక అధికారులు ప్రస్తుతం జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమం తో పాటు అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు, ఈ పర్యటనలో కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆరోగ్య కేంద్రాలపై ప్రజల విశ్వాసం పెంచాలి

– ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలి – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ : ఆగస్టు 23 (సాక్ష్యంన్యూస్)** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా వైద్యులు స్థానికంగానే ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,ఔషధ నిల్వలు,వార్డుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజలకు నమ్మకం కలిగేవిధంగా సమయపాలనతో మెరుగైన వైద్య సేవలను అందించాలని,గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, స్థానికంగానే ఉండి రోగులకు మెరుగైన అందించేందుకు అందుబాటులో ఉండాలన్నారు.అనంతరం కలెక్టర్ రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రోజువారీ ఓపి, ప్రసవాలు,సాధారణ ప్రసవాల వివరాలతో పాటు అంటువ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన మందులు సమృద్ధిగా ఉన్నాయని ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని, ముఖ్యంగా మహిళలు తరచూ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సమస్యలు ఉంటే వైద్య అధికారులను సంప్రదించాలని, వారు పరిష్కారం చూపుతారని అన్నారు.

# రైతులు మోతాదులోనే ఎరువులు వాడాలి

– ఎరువుల విక్రయాలపై కలెక్టర్ ఆకస్మిక తనఖీ – రైతులకు యూరియా అందుబాటులో ఉండి

– ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్: ఆగస్టు 23 (సాక్ష్యంన్యూస్)** రైతులు తగిన మొతాదు లోనే ఎరువులను వాడాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.శనివారం అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునుంతల ఆగ్రో సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేసారు.ఈ సందర్భంగా యూరియా స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేసి యూరియా పంపిణీలో ఎటువంటి లోపాలు సహించబోమని హెచ్చరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఎరువులు అధికంగా వాడితే అనర్థమేనని, వ్యవసాయ శాఖాధికారుల సూచనలను పరిగణంలోకి తీసుకొని పొలాల్లో ఎరువులను మోతాదులోనే వాడాలని రైతులకు సూచించారు.ఎరువుల విక్రయాలను రైతులకు అవసరమైన మేరకు అందించాలని,ఇప్పటివరకు యూరియా తీసుకున్న రైతుల వివరాల నమోదు రిజిస్టర్ ను,గోదాంలోనిలువ ఉన్న స్టాక్ ను కలెక్టర్ పరిశీలించారు.రసాయన ఎరువులను అధికంగా వాడితే పంట దిగుబడులు తగ్గుతాయని,నేల దెబ్బతింటుందని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని,భూమి స్వభావం,పంట అవసరాలకు తగ్గట్టుగానే ఎరువును తగిన మోతాదులోనే వాడాఅని రైతులకు సూచించారు.రైతులకు సరిపడ యూరియా ఉన్నప్పటికీ కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైన మేరకు జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని,రైతులు తమ పంట పొలాలకు అవసరమైన మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని శాస్త్రీయ పద్ధతులను పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.



## అంగన్వాడి కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం!

### ఎనిమిది మంది పిల్లలకు అస్వస్థ ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు.!!

,సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ అంగన్వాడి కేంద్రంలో టీచర్,ఆయా,నిర్లక్ష్యంతో విద్యార్థులు అస్వస్థత గురైన చేదు సంఘటన రత్నాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది,శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామం లో అంగన్వాడి కేంద్రంలో ఎలుక పడ్డ నీళ్లు తాగి





పిల్లలు అస్వస్థత గురయ్యారు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం త్రాగునీటి బిందెలో ఎలుక పడింది అని అది చూసుకోకుండా పిల్లలు తాగారు అని, తర్వాత గమనించిన సిబ్బంది విద్యార్థులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స చేయించారని తెలిపారు,అంగన్వాడి టీచర్,ఆయా నిర్లక్ష్యంతోనే ఇలాంటి చేదు ఘటన చోటు చేసుకుందని వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు,సంఘటన స్థలానికి వచ్చిన ఐసిడిసి,సిడిపిఓ హేమ భార్గవి గ్రామస్తులతో,అంగన్వాడి సిబ్బందితో మాట్లాడి విషయం తెలుసుకున్నారు,వారిని సంఘటన పై వివరణ కోరగా ,, తాగునీటిలో ఎలుక పడడం నిజమేనని,అంగన్వాడి టీచర్ కు,ఆయాకు మెమో ఇచ్చామని,ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,వారిపై చర్య తీసుకుంటామని చెప్పారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్

సికింద్రాబాద్, ఆగస్టు 22 (సాక్ష్యం)



సుమారు రూ. 30 లక్షల రూపాయల వ్యయంతో అన్నపూర్ణ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను డీఈ బాలకృష్ణ, ఎఈ. వినీత్ లతో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించారు.చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ రోడ్డు వేయడం వల్ల ఇక్కడ బస్తివాసులు కార్పొరేటర్ కు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలియజేయడమైనది. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ దేవులపల్లి యాదగిరి, అశు , కట్ట బుచ్చన్న గౌడ్, రవి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గోకుల్ నగర్ ప్లాట్ల బాధితులకు అండగా ఉంటా... బిజెపి నాయకులు రవీంద్రసాగర్

సికింద్రాబాద్, ఆగస్టు 22 (సాక్ష్యం)..

కోట్ల రూపాయలు పెట్టి కొన్న స్థలాన్ని ఆక్రమించాలని కొంత మంది ప్రయత్నిస్తున్నారని బాధితులకు అండగా ఉండి రక్షించే ప్రయత్నం



చేస్తున్నందుకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఆక్రమణ దారులతో కలిసి నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ రవీంద్ర సాగర్ అన్నారు. ఈ మేరకు మల్లాపూర్ లోని గోకుల్ నగర్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవీంద్ర సాగర్ మాట్లాడుతూ... 1968లో మల్లాపూరు డివిజన్ గోకుల్ నగర్ లో లేఅవుట్ చేయడం జరిగిందన్నారు. కొన్ని ప్లాట్లు ఆన్లైన్లోకి ఎక్కకపోవడం వల్ల వాటిపై కొంత మంది వ్యక్తులు కన్నేసి. కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్లాటు కోర్టులో కేసు ఉందని తెలువకపోవడం వల్ల ఓ బాధితుడు ఆవుల చందు రెండు కోట్లు పెట్టి ఇదే వెంచర్లు ప్లాట్ ను కొనుగోలు చేస్తూ అతన్ని కార్పొరేటర్ అండతో కొంత మంది ఆక్రమణ దారులు రకాల ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరించడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితునికి అండగా ఉండటంతో నాపై కూడా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రవీంద్ర సాగర్ మండిపడ్డారు. నాపై చేసిన ఆరోపణలకు,నా ఆస్తులపై ఎలాంటి న్యాయ విచారణకైనా సిద్ధంగా ఉ న్నానని తెలిపారు. కార్పొరేటర్ అనుచరులు చేసిన అక్రమాలను కూడా నేను బయట పెడతా అని హెచ్చరించారు. అమాయక బాధితులను పోలీసులు, అధికారులు,ప్రభుత్వం రక్షించాలని కోరారు.

# వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి

### రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డుతగులుతున్నారు

### ప్రతిపక్ష పాత్ర దక్కకపోవడంతో విషం చిమ్ముతున్నారు

### స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి

### పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సిఎం చంద్రబాబు

కాకినాడ,ఆగస్ట్23(సాక్ష్యం): వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండిపడ్డా. స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారం,




భాగాస్వామ్యంతోనే దీనిని సాధించగలమని అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు. పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. దీనిని విస్మరించడం వల్లనే అంటు- వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉ ండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా



ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటు-న్నాం. పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందని సీఎం తెలిపారు. వైకుంఠపాళి ఆటలు మన రాష్ట్రానికి వద్దు. మనకు అభివృద్ధి కావాలి.. పేదరికం పోవాలి. పేదవాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శులు ముందుకు రావాలి. పెద్దాపురం నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎన్నికల ముందు పింఛన్ల పేరుతో ఎండల్లో తిప్పి వృద్ధుల మరణానికి కారణమయ్యారు. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఎగతాళి చేశారని, వాటిని అమలు చేయడం సాధ్యం కాదన్నారని, అయితే తాము వాటిని అమలు చేసి చూపించామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతిఒక్కరి మోహంలో ఆనందం చూడాలని కోరుకుంటు-న్నట్టు- తెలిపారు. ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త ఎత్తే కార్యక్రమం చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇంట్లో చెత్త బయట పడేయటం వలన అంటూ వ్యాధులు ప్రభలుతున్నాయి. అక్టోబర్ రెండో తేదీలోపు 85టన్నుల చెత్తను సేకరిస్తాం. టీ-డీపీ, జనసేన, బీజేపీ కలిసి ఏర్పాటు- చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మోహంలో ఆనందం చూడాలి

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ సామాగ్రిని బహుకరించిన డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
ఆగస్టు 23 (సాక్ష్యం న్యూస్)



ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే డి ఎస్ ఎఫ్ ఐ లక్ష్యం అని డాక్టర్ వివేక్ తెలిపారు.

సమస్య ఏదైనా పరిష్కారం కేవలం డిఎస్ఎఫ్ఐ సంఘమే. ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవడమే లక్ష్యంగా ు అందరికీ సమాన విద్య అందరమే ధ్యేయంగా డిఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలియజేశారు. గొప్ప మనసుతో విద్యార్థులకు టై బెల్ట్ అందించిన వివేక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. శిధిలావస్థకు చేరిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన లి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పై నిర్లక్ష్యం వీడాలి. లి సరిపడ గదులు లేక, రేకుల షెడ్డులోని కొనసాగుతున్న విద్యా ు వర్షం వస్తే తరగతి గదుల్లో షాక్ వస్తుంది ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు. విద్యార్థుల ఆవేదనకు స్పందించిన డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ ఎందరో మేధావులు, మహానుభావులు, ప్రజా ప్రతినిధులు చదువుకున్న ఈ కళాశాలను ఎందుకు పట్టించుకోవడం లేదని డాక్టర్ వివేక్ ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలను నూతన



భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రవ□ంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాల్య నాయక్, సంఘం జాతీయ సహాయ కార్యదర్శి శాంతికుమార్,రాష్ట్ర అధ్యక్షులు బుర్ర వీరభద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెలోత్ సాయికుమార్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్యప్రకాష్, కోర్ కమిటీ సభ్యులు శ్రీకాంత్,జవహర,ఎర్ర దిలీప్,దేవేందర్, డాక్టర్ వివేక్ వ్యక్తిగత సహాయకుడు శివ వర్మ, డిఎస్ఎఫ్ఐ నేతలు రమేష్,ఎర్ర నితీష్, తిరుపతి,లేవి జియాన్ చరణ్,మురళి,విష్ణు,సాయి,కిరణ్,డాక్టర్ వివేక్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డివిజన్ లో తనిఖీలు నిర్వహించిన దక్షిణ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

సికింద్రాబాద్, ఆగస్టు 23 (సాక్ష్యం)

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ శనివార%శీ% ముదే□డ్ %-% సికింద్రాబాద్ సెక్షన్‌లో



విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జీఎం తో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, ఇతర సీనియర్ అధికారులూ ఉన్నారు.సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముదే□డ్ %-% సికింద్రాబాద్ సెక్షన్‌లో రియర్ విండో ఇన్స్పెక్షన్ చేసి, రైలు పట్టాలు, సిగ్నలింగ్ వ్యవస్థలు, వంతెనలు, కీలక రైల్వే స్టేషన్ల భద్రతా అంశాలను సమీక్షించారు. జీఎం బాసర రైల్వే స్టేషన్‌లో పలు సౌకర్యాలు, బాహ్య ప్రదేశాల ఏరియాను పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిని జీఎం సమీక్షించారు.అనంతరం , నిజామాబాద్ రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన జీఎం, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న పునర్వ్యవస్థీకరణ పనుల పురోగతిని పరిశీలించి, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, స్టేషన్ వెలుపల సర్క్యులేటింగ్ ఏరియాను పరిశీలించారు. అలాగే ఉదయం సమయంలో జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నాందేడ్ %-% ముదే□డ్ సెక్షన్‌లో రియర్ విండో ఇన్స్పెక్షన్ నిర్వహించి రైలు పట్టాల భద్రతా అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్ ప్రదీప్ లక్ష్మణరావు కమ్లే పాల్గొన్నారు.అనంతరం జీఎం నాందేడ్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసి, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, స్టేషన్‌లో లభ్యమయ్యే సదుపాయాలను పరిశీలించారు. అనంతరం డీఆర్ఎంతో పాటు ఇతర సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, డివిజన్ చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.పర్యటనలో భాగంగా జీఎం వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కూలీలను కలసి వారి సమస్యలు తెలిపారు.

## సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

### సిట్ ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పా అరెస్ట్ చేశారంటూ అసత్య ప్రచారం చేశారు మాజీమంత్రి నారాయణ స్వామి సంచలన వ్యాఖ్యలు

చిత్తూరు,ఆగస్ట్23(సాక్ష్యం): ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో శు క్రవారం రోజు వైసీపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామిని సిట్ అధికారులు ప్రశ్నించారు.. దాదాపు 6 గంటల పాటు నారాయణస్వామిని విచారించిన సిట్ అధికారులు కీలక విషయాలు రాబట్టారని.. ఆయన కీలక సమాచారం ఇచ్చారని, ల్యాప్‌టాప్ కూడా సీజ్ చేశారని వార్తలు వచ్చాయి.. అయితే, సిట్ విచారణపై మరోసారి మీడియాతో మాట్లాడిన మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి.. ఆసక్తికర విషయాలు వెల్లడించారు.. సిట్ వారు సహకరించారు.. వారు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను... కేసుతో నాకేం సంబంధం లేదు.. అంతా పైవాళ్లే చేశారని నేను ఎక్కడ సిట్ అధికారులకు చెప్పలేదని స్పష్టం చేశారు.. సిట్ అధికారులు ఇబ్బంది పడే ప్రశ్నలు అడిగినా.. నేను సమాధానం చెప్పాను... నన్ను అరెస్టు చేశారంటూ కొందరూ అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. నేనెప్పుడూ నీతిగా, నిజాయితీ బతికాను... ఎప్పుడూ తప్పు చేయలేదు.. అవినీతి చేయలేదన్నారు నారాయణస్వామి.. ఇక, నాకు ల్యాప్‌టాప్ అంటే ఏంటో.. దానిని ఎలా వాడాలో కూడా తెలియదు.. నాకు వాట్సాప్ వాడటం కూడా రాదన్నారు.. ల్యాప్ టాప్ సిట్ అధికారులు తీసుకుని పోలేదన్నారు.. ప్రభుత్వం తరపున మద్యం అమ్మకాలు చేస్తే అవినీతికి అవకాశం ఉండదు అని తెలిపారు.. ప్రైవేటు- గా అమ్మకాలు సాగిస్తేనే అవినీతి జరుగుతుందన్నారు.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో పాల ప్యాకెట్ల కంటే మద్యం 24 గంటలకు దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. నేను ఎక్కడ తప్పుడు సంతకాలు పెట్టలేదు... నేను ఏంటో చంద్రబాబుకు తెలుసు.... నేను మంచోడినని ఆయనే చెప్పారని గుర్తుచేసుకున్నారు.. మరోవైపు, జగన్ ఎప్పుడూ పిలిచి చెప్పిన పనులు చేయాలని నాకు చెప్పలేదు... ఎప్పుడూ పిలిస్తే అప్పుడు విచారణకు వెళ్తాను అన్నారు.. ఎనిమిది కోట్లు- దొరికిందని అసత్య ప్రచారం చేశారని మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి మండిపడ్డారు..

## ఆదాయం తగ్గి..అప్పులు పెరిగాయి

### ఆందోళన కలిగిస్తున్న కాగ్ నివేదికలు ఎక్స్ వేదికగా ఆర్థిక పరిస్థితిపై జగన్ విమర్శలు

అమరావతి,ఆగస్ట్23(సాక్ష్యం):

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీ-డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు- నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉ ండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు- మాత్రమే.. కానీ, టీ-డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు- అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..

### సురవరం సుధాకర్ రెడ్డి
## మరణం పేద వర్గాలకు తీరనిలోటు



**చిట్యాల ఆగస్టు 23(సాక్ష్యం)** సిపిఐ రాష్ట్ర మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం నాడు మరణించడంతో చిట్యాల పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మండల కార్యదర్శి ఎండి అక్బర్ మాట్లాడుతూ ఆయన మరణం వామపక్షాలకు సామాజిక ఉద్యమాలకు పేద బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కే షరీఫ్ నాయకులు దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య,అంజయ్య, కునూరు మారయ్య,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం
## వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

**– సీపీఐ డిండి మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా సురవరంకు నివాళులు**



**సాక్ష్యం న్యూస్ డిండి** సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు,సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని వారి వ్యక్తం చేశారు.సిపిఐ డిండి మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ ప్రజాభవన్ కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు.సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు,పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు.సురవరం సుధాకర్‌రెడ్డి 1942,మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి.తెలంగాణ వైతాళికుడు,గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం సుధాకర్ రెడ్డి ఎఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ.గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్‌గా కీర్తి గడించారన్నారు. 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు.సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియ జేస్తున్నామన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో సిపిఐ తవక్లాపూర్ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,సాగర్, ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మహేష్, ఏఐవైఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురుగి వినయ్,ఎడ్ల శ్రీను,జంగయ్య,జగన్,తదితరులు పాల్గొన్నారు.

### ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ
## ఆధ్వర్యంలో బియ్యం అందజేత



**చిట్యాల ఆగస్టు 23(సాక్ష్యం)** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన సిరిపంగి కిట్టయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా శనివారం నాడు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మీడియా హరికృష్ణ ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం సంస్థ తరఫున 50 కిలోల విజయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆసర సంస్థ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి శీను, గడగోజు ఎలాచారి, సిరిపంగి దశరథ, ఎల్లయ్య, మధు, హరికృష్ణ, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మండపాల నిర్వాహకులు డిడిలు కట్టి విద్యుత్ వాడాలి



**నారాయణఖేడ్,ఆగస్ట్ 23 ( సాక్ష్యం న్యూస్ ):** వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ కోసం ఆన్లైన్ లో డిడిలు కట్టి కనెక్షన్ తీసుకోవాలని ట్రాన్స్ కో ఏడిఈ నాగిరెడ్డి అన్నారు.శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారానే కనెక్షన్ తీసుకోవాలని,నాణ్యమైన విద్యుత్ తీగలు, పరికరాలు వాడాలని,మండపం వద్ద సంబంధిత అధికారి లేదా సిబ్బంది చరవాణి నంబర్ ఉంచుకోవాలని,మండపాల వద్ద ఖచ్చితమైన ప్రమాణాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు.

### ఆర్మూర్‌లోని శనీశ్వర
## ఆలయం వద్ద మహా అన్నదానం





**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 23:** శనివారం,అమావాస్య రోజును పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణంలోని దోబీ ఘాట్ వద్ద గల హనుమాన్ ఆలయం ప్రాంగణంలో గల శనీశ్వర ఆలయంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం శనివారం అమావాస్య వచ్చిన రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,ఈ సందర్భంగా వారు తెలిపారు. ఉదయం శనీశ్వర భగవానునికి, తైలాభిషేకం, మహా నైవేద్యం తదితర కార్యక్రమాలను నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు, వ్యాపారస్తులు, మహిళలు భారీ సంఖ్యలోపాల్గొని, అన్నప్రసాదాలను స్వీకరించారు.

### అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు
## ఎకరానికి 25 వేలు నష్ట పరిహారం చెల్లించాలి: సిపిఐ డిమాండ్



**సదాశివపేట సాక్షి న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మునిపల్లి గత పది రోజుల నుండి ఎడ తెరపి లేకుండా కురసిన అకాల వర్షాలకు మునిపల్లి మండల పరిధిలోనీ గ్రామాలలో పత్తి పేసరి మినిము వంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి దెబ్బ తిన్న పంటలకు ఎకరాకు.రు.25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ మండల కార్యదర్శి ఎం గంగమ్మ డిమాండ్ చేశారు.ఎన్నో ఆశలతో యీ ఏడాది పంట బాగా దిగుబడి వస్తుందని భావించిన రైతులకు. గత రెండు వారాలనుంది ఎడ తేరపి లేకుండా కురిసినా భారీ వర్షాల కారంగా అపార నష్టం జరిగింది పంటలన్ని ఎర్రబాలరి పోయినాయి రైతుల ఆశలని అడియాశలు అయ్యాయి రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంతో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పత్తి మిరప పేసరా రైతులకు ఎకరానికి రూ 25,000 వేల చొప్పున నష్టపలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గంగమ్మ డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మల్లమ్మ పుల్లమ్మ మున్ని బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వాములు కావాలి






**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో నిషా ముక్తి భారత్ అభియాన్ మరియు మిషన్ పరివర్తన లో భాగంగా సంగారెడ్డి జిల్లా మహిళా శిశు, వికలాంగుల మరియు వయోజన వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారముతో మారకద్రవ్యాల దుర్వినియోగము మరియు అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి సంయుక్త ప్రకటనలో తెలిపినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఆరోగ్య అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, లక్ష్యాన్ని నిర్ణయించుకొని వాటిని సాధించడానికి ప్రయత్నం చేయాలని, మత్తు పదార్థాలు వ్యక్తులను మానసికంగా, శారీరకంగా నిర్వీర్యం చేస్తాయని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన జిల్లా సిఐ రమేష్ గారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు అమ్మిన, కొన్న, వినియోగించిన నేరమని, ఎవరు డ్రగ్స్ బారిన పడరాదని తెలిపినారు. అదే విధంగా విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడరాదని, ర్యాగింగ్ చేసినటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపినారు. ఇంటికి చదువు ఇల్లాలి అన్నట్లుగా బాలికా విద్యను ప్రోత్సహించాలని, బాలికలను ఏ విధంగానూ హింసకు గురిచేసిన, లైంగికంగా వేధించిన ఫోక్సో చట్టం కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని ముందుకు సాగాలని, యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన క్రైమ్ బ్రాంచ్ సీఐ రమేష్ గారు, ఎక్సైజ్ ఎస్సై పి రమేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలైన గంజాయి, హెరాయిన్, బ్రౌన్ షుగర్, ఆల్ఫ్రోజోలం వంటి వాటిని వాడి యువత జీవితాన్ని పాడు చేసుకోరాదని, ఎవరైనా వీటి బారిన పడితే వారిని కౌన్సిలింగ్ చేసి సరియైన దారిలో మళ్ళించే బాధ్యత యువతదేనని తెలిపినారు. దురదృష్టవశాత్తు సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల యువతలో 60 శాతం మందికి పైగా వివిధ దురాలవాట్లకు లోనవుతున్నారని, వారిని కౌన్సిలింగ్ చేసి సరియైన దారిలో మల్లెటట్లు చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపినారు. డ్రగ్స్ అలవాటు స్నేహితులచే సాధారణ అలవాటుగా మారిదానికి బానిసలను చేస్తుందని పొగాకు, మద్యం, గంజాయి వంటి ఆరోగ్యానికి హాని కలిగించే వాటికి యువత ముఖ్యంగా విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపినారు. సైబర్ క్రైమ్ సీఐ రమేష్ గారు మాట్లాడుతూ యువత ముఖ్యంగా విద్యార్థులు సైబర్ మోసాలకు గురికారాదని, మన ఫోన్లకు వచ్చే అపరిచిత కాల్సుకు ప్రతిస్పందించరాదని, మన పోల్సుకు వచ్చే ఏపీకే ఫైల్స్ వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయరాదని, ఆన్లైన్లో జరిగే సైబర్ నేరాలకు ఎవరైనా గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను గానీ, 100 సంప్రదించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి డాక్టర్ కెప్టెన్ విజయ, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపక బృందము, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎన్ సిసి కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

**– సీకేఎం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి**








**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** డిగ్రీ విద్యార్థులు ఎన్ సిసి (నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ) కోర్సును సద్వినియోగం చేసుకోవాలని సీకేఎం గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి అన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సి.కె.ఎం కళాశాల ఎన్ సిసి ఆర్మీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో 2024-2025 ఎన్ సిసి ప్రవేశాలు నిర్వహణలో దాదాపు 105 మంది వరకు సెలక్షన్ లో పాల్గొనడం జరిగిందన్నారు. విద్యార్థులకు మొదట ఎత్తు, బరువు, రన్నింగ్, సెట్ అప్స్, పుష్అప్స్ మెడికల్ ఎగ్జామ్ నకు సంబంధించినటువంటివి మరియు రాత పరీక్ష ద్వారా ఎంపిక నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్ సిసి ద్వారా యువతను దేశభక్తి, క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. అలాగే ఎన్ సిసి బి మరియు సి సర్టిఫికెట్స్ భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలకు సంబంధించినటువంటి ఉద్యోగాలకు , పై చదువులు చదువుకునే వారికి ఈ సర్టిఫికెట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఎన్ సిసి లో చేరి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఎన్ సిసి సర్టిఫికెట్స్ ద్వారా భారత ఆర్మీలో చేరి దేశ సేవ చేయడానికి మరియు అన్ని రంగాలకు సంబంధించినటువంటి పోటీ పరీక్షల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయన్నారు. ఎన్ సిసి లో ఎంపికైనటువంటి విద్యార్థిని ,విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్నల్ ఎస్ఎస్ రామదురై, కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్, డాక్టర్ ఆయేషా, డాక్టర్ జైపాల్ రెడ్డి, మమత, సుమన్, సూపరింటెంట్ శ్రీనివాస్, శేషనారాయణ, కమలాకర్, సీనియర్ క్యాడేట్స్ తాజుద్దీన్, టోనీ, ప్రణయ్, నందిని, తేజోమయి, అక్షయ, హస్మ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో విద్యుత్ జాగ్రత్తలు పాటించాలి

**– ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ**



**ఖానాపురం ఆగష్టు 23(సాక్ష్యం న్యూస్) :** మొదట భద్రత %-% తర్వాత ఉత్సవం అనే నినాదం పాటిస్తేనే వినాయక చవితి పండుగ ఆనందంగా సురక్షితంగా సాగుతుందని వరంగల్ జిల్లా ఖానాపురం మండల ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా తాత్కాలిక మండపాలలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉంటుంది. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందన్నారు.నిర్వహకులు విధిగా పాటించాల్సిన సూచనలను ట్రాన్స్ కో ఏఈ వివరించారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

స్థానిక విద్యుత్ శాఖ నుండి తాత్కాలిక కనెక్షన్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.అనధికారిక కనెక్షన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకండి. ఐఎస్ ఐ మార్క్ ఉన్న సర్వీస్ వైర్లు మాత్రమే వాడాలి.ఓవర్ లోడింగ్ జరగకుండా తగినంత గేజ్ ఉన్న వైర్లను ఉపయోగించాలి. డ్యామేజ్ అయిన వైర్లు, జాయింటింగ్ వైర్లు వాడకండి.సురక్షిత కనెక్షన్‌లు ఎంసిబీ సర్క్యూట్ బ్రేకర్ తప్పనిసరిగా ఉండాలి. ఎర్తింగ్ సరిగ్గా చేయాలి.ఎల్ ఈడి లైట్లు వాడితే తక్కువ కరెంట్ తో ఎక్కువ వెలుగు వస్తుంది.ఫోకస్ లైట్లు, సీరియల్ సెట్స్ వైర్లు తడవకుండా చూడాలి.

మండపంలో నీటి వర్షపు చుక్కలు, పంపులు, డెకరేషన్ల దగ్గర లైట్లు పెట్టకండి.విద్యుత్ పరికరాల దగ్గర నీటి పాత్రలు ఉంచకండి.

**జన సమూహం భద్రత :**

విద్యుత్ బోర్డు, స్విచ్ బోర్డులు పిల్లలు లేదా భక్తులు తాకకుండా కవర్ పెట్టాలి.మండపంలో ఫైర్ ఎక్స్టింగ్విషర్ లేదా ఇసుక బస్తాలు ఉంచాలి. విద్యుత్ షాక్ అయితే వెంటనే పవర్ ఆఫ్ చేయాలి.వెంటనే 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వాలి.చిన్న నిర్లక్ష్యం ప్రాణాలను ప్రమాదంలో పడేస్తుంది.మొదట భద్రత %-% తర్వాత ఉత్సవం అనే నినాదం పాటిస్తేనే మన పండుగ ఆనందంగా, సురక్షితంగా సాగుతుంది. నిర్వహకులు విధిగా ఈ సూచనలు పాటించాలన్నారు.

# అన్న అడుగు జడలో తమ్ముడు

– రాజస్థాన్‌లో రక్తదానం చేసిన ప్రముఖ సామాజిక సేవకర్త ఓం ప్రకాష్ తమ్ముడు రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్

– అన్నతమ్ముళ్లకు అభివందనాలు తెలుపుతునా అభిమనూలు

**నారాయణ ఖేడ్ ఆగష్టు 23( సాక్ష్యం న్యూస్ )** నాగల్ గిద్ద మండల పరిధిలోని ఉటుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కర్త ఓం ప్రకాష్ గారి తమ్ముడు రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా రాజస్థాన్ రాష్ట్రంలో ఉద్యోగం చేస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఓ వ్యక్తికి రక్తం అవసరం ఉందని చెబితే వెను వెంటనే స్పందించి ఆపద్భాందవుడిలా హాస్పిటల్ కు వెళ్లి రక్తం అందించి ఓ ప్రాణాన్ని కాపాడిన రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కు ఎందరో కృతజ్ఞతలు తెలిపారు.



## వెంకటమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు



**ఖానాపురం ఆగస్టు 23 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బోళ్ళ బిక్షపతి తల్లి బోళ్ళ వెంకటమ్మ(83) అనారోగ్యంతో మృతిచెందింది. కాగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి సందర్శించి వెంకటమ్మ మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొరే రాములు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరే సంపత్ కుమార్, నాయకులు జాటోత్ నరసింహనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం చివరి రోజు కావడంతో
## భక్తులతో కిటకిటలాడిన భగలాముఖి శక్తిపీఠం

– భక్తులకు అన్నదానం నిర్వహించిన స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త

– స్వరూపరాణి కుటుంబ సభ్యులు





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట లోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించారు. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల చెందిన భక్తులు వచ్చి అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త – స్వరూప రాణి పుణ్యదంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త – స్వాతి పుణ్య దంపతులు, శ్రావణమాసం చివరి రోజు కావడంతో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు బగలాముఖి అమ్మవారి శక్తిపీఠం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## విద్యార్థులకు నోట్ బుక్‌లు బ్యాగులు అందజేత





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రమైన తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ బుక్స్, ఎగ్జామ్ ఫ్యాట్స్, పెన్నులు, పలుకలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్షయ ఫౌండేషన్ సభ్యులు సురేష్ యాదవ్ ( చిన్న యాదవ్), మహేష్,పవన్, ప్రవీణ్, నిఖిల్, సంపత్ ,వినయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ హష్మీ కతీబ్
## 90 ఎకరాల భూమి ముస్లింలకు చెందాలి

– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోహిద్‌ఖాన్



**నారాయణఖేడ్ ఆగస్టు 23( సాక్ష్యం న్యూస్)** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహిద్ ఖాన్ షాపింగ్ హాల్ లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముస్లిం పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మోహిద్ ఖాన్ మాట్లాడుతూ.. మజీద్ ఆస్మా ఖాదీర్ కు సంబంధించిన 90 ఎకరాల భూమి ఆర్డర్ను తొలగించారని ఆయన పేర్కొన్నారు. మజీద్ ఆస్మి ఖదీం 90 ఎకరాల భూమి ముస్లిమ్ లకు చెందాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వాక్ బోర్డ్ జారీచేసిన మజీద్ ఆస్మి మజీద్ రసింకు కాజీ సయ్యద్ లతీఫ్ అజార్ ను అపార్ట్మెంట్ చేసిన ఆర్డర్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న మజీద్ ఆస్మి ఖదీం మోతుతు అలీ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ మజీద్ కు కొనసాగించాలని ఆయన కోరినారు. ఈ విషయాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి వినతి పత్రాన్ని ముస్లిం పెద్దలు అందజేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ముంతాజ్, ఎంఎ అజీమ్ సయ్యద్ అంజద్ అలీ, ఫయాజ్ ,జక్రియ ఖురేషి,ఎంఎ ఖదీర్ అబ్దుల్ హై తదితరులు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



# రారండోయ్.. వేడుక చూద్దాం.!

ఈనెల 25న శ్రీ ఎస్ఎల్ఎన్ గ్రూప్స్ 6వ వార్షికోత్సవం!. వేడుకకు ముస్తాబవుతున్న ఎస్ఎన్ఆర్ గార్డెన్ !

వేలాదిగా తరలిరానున్న అసోసియేట్స్, ఛానల్ పార్టనర్స్, కస్టమర్ మహాశయులు !







**సాక్ష్యం న్యూస్ ,శివంపేట:** ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా శ్రీ ఎస్ ఎల్ ఎన్ పండుగ రానే వచ్చేసింది. ఈనెల 25న సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్న వేడుకలకు కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్ ముస్తాబ్ అవుతున్నది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా ఫోక్ సింగర్ మంగ్లీ హాజరై తన ఆట పాటలతో అల్లరించనున్నారు. ఇంటర్నేషనల్ మోటివేషన్ స్పీకర్ శ్రీపాదరం తన మోటివేషన్తో సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి బిజినెస్ లో మెలకువలు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూరు మల్లారెడ్డి, కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ నాయకులు కొలను హనుమంత రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు , మున్సిపల్ చైర్మన్లు తదితరులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ సిఎండి కిరణ్మయి మాట్లాడుతూ వార్షికోత్సవానికి ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఎండి రాకేష్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ అంటేనే మనందరి ఫ్యామిలీ . ఈ పండుగ మన అందరి పండుగగా జరుపుకోవాలని తెలిపారు.

# దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

– వరంగల్ ఎంపీ డా కడియం కావ్య

**హనుమకొండ ఆగష్టు23(మనం న్యూస్ ) :** దేశానికి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో జరిగిన తెలంగాణ పీసీసీ జనహిత పాదయాత్ర సమీక్షా సమావేశంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధనసరి సీతక్క, ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులతో కలిసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... బీజేపీ దేశాన్ని దోచుకుంటుందని అన్నారు. ఓటు హక్కును లాక్కొని దొంగ దారిన మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తోంది అని ఎంపీ విమర్శించారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ గారు 25.08.2025 రోజున సాయంత్రం 04.00 గంటలకు, వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్ర చేయనున్నారని తెలియజేశారు. ఈ పాదయాత్రకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 6 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడంతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్‌ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కో సైనికుల్లా కృషి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.

# డ్రైనేజీ వ్యవస్థ పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తిచేయాలి

– బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్



**నర్సంపేట , ఆగష్టు 23, (సాక్ష్యం న్యూస్) :** నర్సంపేట పట్టణంలో అస్తవ్యస్తంగా మారినటువంటి డ్రైనేజీ వ్యవస్థ మరియు పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ కు పట్టణంలోని పలు వార్డులలో ఉన్న సమస్యల గూర్చి వినతి పత్రం అందజేశారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనుల ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని అభివృద్ధి పేరుతో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లోని చెత్తాచెదారం రోడ్డుపైకి రావడంతో ప్రజలకు మరియు బాటసారులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దోమల బెడద ఎక్కువై పట్టణ ప్రజలకు సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని పట్టణంలోని 21వ వార్డులో చింతల నరేందర్ ఇంటి వద్ద అదే వార్డులో గాంధీ విగ్రహానికి ప్రక్కన నాలుగవ వార్డులోని సర్వాపురం సతీష్ కిరాణం సమీపంలో 14వ వార్డులోని అంబేద్కర్ సెంటర్ నుండి అరవింద థియేటర్ వరకు 15వ వార్డులో ఎస్ బ్యాంకు పక్కన గల్లి లో 22వ వార్డులో అమరావతి గల్లి మూల మీద 19 వ వార్డులో ద్వారక పేట రోడ్డు లోని యూనియన్ బ్యాంకు సమీపంలో 21వ వార్డులోని పోలీస్ స్టేషన్ పక్క గల్లీలో 23వ వార్డులోని పూల మహేందర్ ఇంటి ప్రక్కన మరియు ట్రాన్స్ ఫార్మర్ దగ్గర 15వ వార్డులోని పాకాల రోడ్డు లీల హాస్పటల్ నుండి సమ్మారావు బిల్డింగ్ వరకు ఉన్న డ్రైనేజీ చిన్నపాటి వర్షానికే చెరువుల తలపిస్తోందని 13వ వార్డులోని గోల్డ్ స్మిత్ గల్లీ నుండి భూస సంపత్ ఇంటి వరకు డ్రైనేజీ మొత్తం రోడ్డుపై పారుతుందని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ వార్డులో వర్షం పడిందంటే ఆయా వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని నర్సంపేట పట్టణంలో దోమల బెడద తగ్గడానికి స్ప్రే పిచికారి చేయించి మురికి కాలువలను రెండు రోజులకోసారి శుభ్రంగా ఉండే విధంగా చూసి రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లించి పట్టణ ప్రజలు అనారోగ్యాల పాలు కాకుండా సీజనల్ వ్యాధుల నుండి గట్టెక్కించాలని కమిషనర్ ను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి, నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు తప్పెట్ల సతీష్, చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్ తో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడు సింగొట్టం నాయుడు
## కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తిటౌన్, ఆగస్టు 23( సాక్ష్యం న్యూస్)** వాల్మీకి సంఘం మాజీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సింగొట్టం నాయుడు కుటుంబాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సింగొట్టం నాయుడు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో కాంట్రాక్టర్ గా పనిచేసేవాడని, కుటుంబానికి ఉన్న పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను సహాయ సహకారాలు అందజేస్తారని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ హైదరాబాద్ ముఖ్య కార్య నిర్వాహకుడు కేబీ నాయుడు, వనపర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ భువనేశ్వరి శ్యామ్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, దేవన్న నాయుడు, మైనార్టీ నాయకులు లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు డబుల్ బొనంజా..
# పండక్కి ఒకటి కాదు రెండు చీరలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పింది. రాబోతున్న పండుగలను దృష్టిలో పెట్టుకుని బతుకమ్మ పండుగ సందర్భంగా ఈసారి మహిళలకు కానుక ఇవ్వడానికి రెడీ అవుతోంది.ప్రభుత్వం తరఫున ఈసారి మహిళలకు రెండు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది.

**బతుకమ్మకు మహిళలకు చీరల పంపిణీ**

గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరుతో ప్రతి బతుకమ్మ పండుగకు చీరలను మహిళలకు కానుకగా ఇచ్చేవారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో దసరా సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి సిద్ధమవుతోంది. ఈ చీరల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి మహిళా పొదుపు సంఘాలను భాగస్వామ్యం చేసింది. రేవంత్ ప్రభుత్వం పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు ఉచితంగా రెండు చీరలు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తోంది.

**సిరిసిల్ల నేతన్నలతో 65 లక్షల చీరల తయారీ**

ఇప్పటికే సిరిసిల్ల నేతన్నలకు ఈ మేరకు ఆర్డర్లు జారీ చేసిన సర్కార్ మొత్తం 65 లక్షల చీరల తయారీని చేయిస్తోంది. సిరిసిల్లలోని నే ఏడాది పొడుగునా ఉపాధి కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చింది. ఈ హామీ అమలులో భాగంగా ప్రస్తుతం వీరికి ఇందిర మహిళా శక్తి పథకం కింద చీరల తయారీకి ఆర్డర్ ఇచ్చింది. ఈ పథకం కోసం 318కోట్ల రూపాయలను కేటాయించి ఇందిరమ్మ చీరలను ఉత్పత్తి చేస్తుంది.

**ఇందిర మహిళా శక్తి పథకంతో సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి**

తెలంగాణ సర్కార్ అందించే ఈ పథకం వల్ల సుమారు 6 వేల మంది కార్మికులు నెలకి 20వేల చొప్పున సంపాదిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే బతుకమ్మ పండుగ నేపథ్యంలో సిరిసిల్ల నేతన్నలు దాదాపు 30 లక్షల చీరలను ఉత్పత్తి చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ ఈ చీరలు ఉత్పత్తిని పర్యవేక్షిస్తున్నారు.

**ఒకటి కాదు రెండు చీరలను సిద్ధం చేస్తున్న తెలంగాణా సర్కార్**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అందించిన చీరలు నాసిరకం చీరలు గా ఉన్నాయని ఆరోపణలు వచ్చిన క్రమంలో, ప్రభుత్వ హయాంలో అటువంటి పరిస్థితి లేకుండా నాణ్యమైన బట్టతో చీరలను నేయిస్తున్నారు. ఈసారి బతుకమ్మ పండుగకు మహిళా సంఘాల మహిళలకు ఇచ్చే ఈ చీరల ధర ఒక్కొక్కటి ఎనిమిది వందల రూపాయలు గా ఉంటుందని చెబుతున్నారు. గత ప్రభుత్వం ఒక చీర ఇస్తే ఈ ప్రభుత్వం రెండు చీరలను ఇచ్చి బతుకమ్మ పండుగ కానుక ఇస్తుందని చెబుతున్నారు.




# చైనీస్, జపానీస్, థాయ్ ఫుడ్ అలవాటు చేసింది సచినే

## భారత మాజీ ఓపెనింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్

భారత క్రికెట్‌లో కొందరు ఆటగాళ్లు మైదానంలోనే కాదు, బయట కూడా గొప్ప ప్రభావం చూపించారు. ఒక తరానికి స్ఫూర్తి నింపిన వారిలో కొందరు స్టార్ ప్లేయర్స్ అగ్రస్థానం దక్కించుకున్నారు. లెజండరీ ప్లేయర్స్ ఆట చూసి బ్యాట్ పట్టినవారు ఎంతమందో. ఇక వీరేంద్ర సెహ్వాగ్ కూడా అలానే వచ్చారట. ఇక ఇటీవల అతను ఓ ఇంటర్వ్యూలో చెప్పిన ఓ విషయమైతే ఇప్పుడు ఫ్యాన్స్‌లో చర్చనీయాంశమైంది. కొన్ని విషయాలు ఒక స్టార్ క్రికెటర్ చెప్పకపోతే తెలిసేది కాదని అన్నాడు. వీరేంద్ర సెహ్వాగ్‌కి భారత క్రికెట్‌లో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఓపెనింగ్ బ్యాటర్‌గా అతని రాక, అటాక్ స్టైల్‌తో మ్యాచ్ ఫ్లో ను మార్చేశాడు. 1999లో టీమ్‌ఇండియా తరపున వన్డే డెబ్యూ చేసిన సెహ్వాగ్ 2001లో టెస్ట్ క్రికెట్‌లోనూ అరంగేట్రం చేశారు.

చాలా తక్కువ సమయంలోనే అత్యుత్తమ ఓపెనర్ అని పిలిపించుకునే స్థాయికి చేరుకున్నాడు. సెహ్వాగ్‌కి ప్రత్యేకత ఏమిటంటే తొలి బంతి నుంచే బౌలర్లపై దాడి చేయడం. టెస్ట్‌ల్లో కూడా అదే స్టైల్‌ను కొనసాగించి, మూడు ట్రిపుల్ సెంచరీలు సాధించిన రేర్ అచీవ్‌మెంట్ ఆయనకే దక్కింది. 2008లో చెన్నైలో దక్షిణాఫ్రికా జట్టుపై చేసిన 319 పరుగులు ఇప్పటికీ అభిమానులకి గుర్తుంటాయి. వన్డేల్లో రికార్డులు మరింత ప్రత్యేకం. 2011లో ఇండోర్‌లో వెస్టిండీస్‌పై 219 పరుగులు చేసి, వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కి కెప్టెన్‌గా వ్యవహరించి, తన అగ్రెసివ్ శైలి చూపించాడు. 2015లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే వరకు సెహ్వాగ్ భారత్ తరపున 104 టెస్టులు, 251 వన్డేలు ఆడాడు. మొత్తం మీద సెహ్వాగ్ ఆట శైలి కొత్త తరానికి స్ఫూర్తిగా మారింది. "ఫియర్‌లెస్ బ్యాటర్" అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు సెహ్వాగ్‌దే.

సెహ్వాగ్ ఎప్పుడూ సచిన్‌ను తన రోల్ మోడల్‌గా భావించేవారు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఆయన వద్ద నుంచి ఎన్నో నేర్చుకున్నానని చెబుతాడు. "సచిన్ దేవుడి లాంటి వ్యక్తి. నేను క్రికెట్ ఆడటానికి కారణం ఆయనే. 2001 నుంచి 2005 వరకూ ఆయన వెనకడుగు వెయ్యకపోతే నేనూ అడుగు వెయ్యలేదు. ఆయన చెప్పినట్టే నడిచాను. పబ్లిక్‌లో ఎలా ప్రవర్తించాలి, ఎలా మాట్లాడాలి, ఎలా తినాలి అన్నది సచిన్ దగ్గరే నేర్చుకున్నా" అని ఆయన చెప్పడం విశేషం. వన్డే క్రికెట్‌లో ఒక దశకంపాటు అభిమానులకు సచిన్ సెహ్వాగ్ ఓపెనింగ్ జోడీ ఫ్యాన్స్ కు కనులవిందుగా నిలిచింది. వేగంతో స్కోరు బోర్డ్‌ను ముందుకు పరుగుల పెట్టించిన ఈ జంట ఎన్నో రికార్డులు సాధించింది. వారి అనుబంధం కేవలం బ్యాటింగ్‌కే పరిమితం కాలేదు. ఒకసారి సచిన్, సెహ్వాగ్‌ను చైనీస్, జపనీస్, థాయ్ ఫుడ్ తినడానికి తీసుకెళ్లారని ఆయన స్వయంగా చెప్పారు. "ఆ సమయంలో ఆ వంటకాల గురించి నాకు ఏమాత్రం ఐడియా లేదు. కానీ సచిన్ మొదటిసారి తీసుకెళ్లి పరిచయం చేశారు.

అప్పటి నుంచి ఆ అనుభవం నాకు గుర్తుండిపోయింది. నాకు తొలిసారి చైనీస్, జపానీస్, థాయ్ ఫుడ్ అలవాటు చేసింది ఆయనే" అని సెహ్వాగ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది. ఇక క్రికెట్‌లో కొత్త తరం గురించి కూడా సెహ్వాగ్ తన అభిప్రాయాన్ని చెప్పారు. ప్రస్తుతం యువ ఆటగాళ్లు టీమ్‌ఇండియా కోసం ఆడే ముందు ఐపీఎల్‌ను ప్రాధాన్యంగా చూస్తున్నారని, కానీ దానిలో తప్పేమీ లేదని అన్నారు. ఐపీఎల్ ద్వారా యూసుఫ్ పఠాన్, జడేజా, హార్దిక్ పాండ్య, బుమ్రా వంటి ఆటగాళ్లు బయటకొచ్చి భారత్ జెర్సీ ధరించారని ఆయన గుర్తు చేశారు. అంటే ఐపీఎల్ నుంచి టీమ్‌ఇండియా దారి తప్పు కాదని ఆయన అభిప్రాయం.

# ఇమ్రాన్ తాహిర్ అద్భుత బౌలింగ్

కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2025 తొమ్మిదవ మ్యాచ్‌లో, గయానా అమెజాన్ వారియర్స్ ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్‌పై 83 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. గయానాకు చెందిన 46 ఏళ్ల అనుభవజ్ఞుడైన ఆటగాడు



అద్భుతంగా ప్రదర్శన ఇవ్వడం ద్వారా తన జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ స్పిన్నర్ ఫాల్కన్స్ జట్టులోని సగం మందిని కేవలం 24 బంతుల్లోనే పెవిలియన్‌కు పంపాడు. గయానా అమెజాన్ వారియర్స్ కెప్టెన్ ఇమ్రాన్ తాహిర్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఫాల్కన్స్ జట్టును మోకరిల్లేలా చేశాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అమెజాన్ వారియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. షాయ్ హోప్ 54 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 82 పరుగులు చేయగా, అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ షిమ్రాన్ హెట్మెయర్ కేవలం 26 బంతుల్లో 65 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో రాణించాడు. దీంతో పాటు, రొమారియో షెపర్డ్ 8 బంతుల్లో 25 పరుగులతో అజేయంగా నిలిచాడు. షెపర్డ్ తన ఇన్నింగ్స్‌లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా నిలిచాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్ జట్టు కేవలం 128 పరుగులకే ఆలౌట్ అయ్యాయి. అమెజాన్ వారియర్స్ తరపున కెప్టెన్ ఇమ్రాన్ తాహిర్ ఘోరంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 21 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో అతను ఒక మెయిడెన్ ఓవర్ కూడా వేశాడు. షకీబ్ అల్ హసన్, ఇమాద్ వసీం, ఒసామా మీర్, షమర్ స్ప్రింగర్, ఒబెడ్ మెక్కాయ్ వికెట్లను తాహిర్ పడగొట్టాడు. టీ20 క్రికెట్‌లో ఇది అతనికి నాలుగో 5 వికెట్ల పడగొట్టడం. ఈ మ్యాచ్‌లో ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్ బ్యాట్స్‌మెన్ చాలా పేలవంగా బ్యాటింగ్ చేశారు. కరీమా గోర్ జట్టు తరపున 31 పరుగులు చేయగా, బెవాన్ జాకబ్స్ 26 పరుగులు చేశారు. ఫాబియన్ అలెన్ 22 పరుగులు చేశాడు. ఇది కాకుండా, ఏ బ్యాట్స్‌మెన్ కూడా క్రీజులో నిలవలేకపోయారు. ఇమ్రాన్ తాహిర్ తప్ప, గయానా తరపున రొమారియో షెపర్డ్, డ్వేన్ ప్రిటోరియస్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. గుడకేష్ మోతి ఒక వికెట్ తీశారు. గయానా అమెజాన్ వారియర్స్ వరుసగా రెండో మ్యాచ్ గెలిచింది. ఈ సీజన్‌లో అమెజాన్ వారియర్స్ ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. అంతకుముందు, వారు సెయింట్ కిట్స్, నెవిస్ పేట్రియాట్స్‌లను ఓడించారు. 4 పాయింట్లతో, ఆ జట్టు పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉండగా, ఆంటిగ్వా 5 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత దురదృష్టవంతుడిగా రికార్డ్

ప్రపంచంలో 24 గంటల్లో 3 సార్లు ఔట్ అయిన దురదృష్టవంతుడైన బ్యాటర్ ఒకరున్నారు. ఇది ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఆశ్చర్యకరమైన రికార్డు. క్రికెట్‌లో ఒక బ్యాట్స్‌మన్ అదృష్టం చాలా దారుణంగా ఉండటం వల్ల 24 గంటల్లో 3 సార్లు ఔట్ కావడం జరిగిపోయింది. పాకిస్తాన్ బ్యాటర్ ఉమర్ అక్మల్ 30 నవంబర్ 2015, 1 డిసెంబర్ 2015 మధ్య 24 గంటల్లోనే ఈ ఆశ్చర్యకరమైన రికార్డును సృష్టించాడు. ఉమర్ అక్మల్ 24 గంటల్లో 3 సార్లు ఔట్ అయ్యాడు. ఉమర్ అక్మల్ ఈ రికార్డు గురించి చాలా తక్కువ మందికి తెలుసు. 2015 నవంబర్ 30న ఇంగ్లాండ్‌తో జరిగిన షార్జా టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఉమర్ అక్మల్ 4 పరుగులు చేసిన తర్వాత ఔట్ అయ్యాడు. ఈ సమయంలో ఉమర్ అక్మల్ 9 బంతులు ఎదుర్కొని 4 పరుగులు చేశాడు. క్రిస్ జోర్డాన్ చేతిలో ఇంగ్లాండ్ ఆఫ్ స్పిన్నర్ మోయిన్ అలీ చేతిలో ఉమర్ అక్మల్ క్యాచ్ అవుట్ అయ్యాడు. పాకిస్తాన్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ టై అయింది. ఆ తర్వాత సూపర్ ఓవర్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఉమర్ అక్మల్ అదృష్టం చాలా దారుణంగా ఉండటంతో ఈ మ్యాచ్‌లో కూడా అతను సూపర్



ఓవర్‌లో ఔట్ అయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో సూపర్ ఓవర్‌లో ఉమర్ అక్మల్ 1 పరుగు తర్వాత ఔట్ అయ్యాడు. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ క్రిస్ జోర్డాన్ సూపర్ ఓవర్‌లో ఉమర్ అక్మల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు.

పాకిస్తాన్‌తో జరిగిన ఈ ఉత్కంఠభరితమైన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ జరిగిన 24 గంటల్లోనే, బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ 2025లో చిట్టగాంగ్ వైకింగ్స్ జట్టు తరపున ఉమర్ అక్మల్ బ్యాటింగ్‌కు దిగాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ 2025లో చిట్టగాంగ్ వైకింగ్స్ వర్సెస్ రంగ్‌పూర్ రైడర్స్ మధ్య జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో ఉమర్ అక్మల్ చరిత్రలో చెత్త రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కూడా ఉమర్ అక్మల్ 1 పరుగు చేసి ఔటయ్యాడు. బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ ఉమర్ అక్మల్‌ను ఔట్ చేశాడు. షకీబ్ అల్ హసన్ ఉమర్ అక్మల్‌ను వికెట్ కీపర్ మహ్మద్ మిథున్ క్యాచ్ అవుట్ చేశాడు. ఈ విధంగా, ఉమర్ అక్మల్ 24 గంటల్లో 24 సార్లు అవుట్ అయిన ప్రపంచంలోనే మొదటి బ్యాట్స్‌మన్ అయ్యాడు.



# ప్రాక్టీస్ ప్రారంభించిన విరాట్ కోహ్లి

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ప్రాక్టీస్ ప్రారంభించాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన కోహ్లి.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలోనే భారత జట్టు తరఫున వన్డేల్లో పునరాగమనం చేసేందుకు కోహ్లి కసరత్తు చేస్తున్నాడు. ఆస్ట్రేలియాతో మూడువన్డేల సిరీస్‌తో కోహ్లి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా ఈ సిరీస్ జరగనుంది. ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్న విరాట్ కోహ్లి.. మళ్లీ ఆటపై పట్టు పెంచుకునేందుకు ముందుగానే సన్నాహకాలు ప్రారంభించాడు. లార్డ్స్ వేదికగా ఇండోర్ నెట్స్‌లో రెండు గంటలపాటు బ్యాటింగ్ సాధన చేశాడు. స్పిన్, ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. కోహ్లితో పాటు రోహిత్ శర్మ కూడా వన్డేల్లోనే కొనసాగుతున్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు వీరిద్దరూ టీమ్‌లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే దీనిపై ప్రస్తుతానికి అనిశ్చితి నెలకొంది. వారి వయసు రీత్యా వన్డే ప్రపంచకప్ ఆడటం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం కూడా మొదలైంది. అయితే ఈ వాదనను తాజాగా బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా ఖండించాడు. ఓ ఇంటర్వ్యూలో రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు ఇంకా వన్డే క్రికెట్ ఆడుతున్నారని, కాబట్టి వారి వీడ్కోలు గురించి ఇప్పుడే ఆలోచించాల్సిన అవసరం లేదని తెలిపారు. "వారు ఇంకా రిటైర్మెంట్ తీసుకోలేదు కదా? రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇద్దరూ వన్డేలు ఆడుతున్నారు. వారు రిటైర్ కానప్పుడు మీరు వారి వీడ్కోలు గురించి ఎందుకు చింతిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు చాలా ఫిట్‌గా ఉన్నారని, మంచిగా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# గిల్ రాకతో ఇది మరింత బలపడిన భారత్

**టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు.**

యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ, అక్షర్ పటేల్ పవర్ హిట్టర్లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు. శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో %శ్రూా% 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.




# కొత్త ఫార్మాట్‌లో ప్రో కబడ్డీ

## గోల్డెన్ రైడ్ ద్వారా తేలనున్న ఫలితం

ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఆగస్ట్ 29న విశాఖపట్నం వేదికగా కబడ్డీ కూత మొదలవ్వనుంది. అయితే ఈసారి ప్రో కబడ్డీ సరికొత్తగా




ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేక్షకులను మరింత అలరించేలా లీగ్ ఫార్మాట్‌లో నిర్వాహకులు మార్పులు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు, మార్చిన నిబంధనలను ప్రొకబడ్డీ శుక్రవారం వెల్లడించింది. కొత్త రూల్స్ ప్రకారం.. ఇక నుంచి ప్రొకబడ్డీ లీగ్‌లో టై అనే మాటే వినబడదు. క్రికెట్‌లో సూపర్ ఓవర్ తరహాలో కబడ్డీలో గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం రాబట్టనున్నారు. గతంలోనూ ఈ రూల్‌ను ప్లే ఆఫ్స్ అమలు చేశారు. కానీ ఈ సారి లీగ్ దశ నుంచే గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం తేల్చనున్నారు. మ్యాచ్ టై అయితే గోల్డెన్ రైడ్ రూల్ అమల్లోకి వస్తుంది. ఫలితం తేల్చేందుకు ప్రతీ జట్టుకు ఐదు రైడ్ అవకాశాలను ఇస్తారు. అత్యధిక పాయింట్స్ సాధించిన జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఐదు రైడ్స్ ముగిసినా స్కోర్లు సమమైతే మళ్లీ గోల్డెన్ రైడ్ రూల్ అమలు చేస్తారు. ఇందులో ఇరు జట్లకు చెరో రైడ్ ఇస్తారు. ఏ జట్టు అయితే ముందు పాయింట్ సాధిస్తుందో ఆ జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఒక జట్టు మొదటి రైడ్‌లో పాయింట్ సాధిస్తే, ఆ జట్టే విజేత అవుతుంది. రెండో జట్టుకు రైడ్ అవకాశం ఇవ్వరు. మొదటి రైడ్‌లో పాయింట్లు రాని పక్షంలోనే.. రెండో జట్టుకు రైడ్ అవకాశం వస్తుంది. ఈ రైడ్స్‌లో కూడా ఫలితం తేలకపోతే, విజేతను టాస్ ద్వారా నిర్ణయిస్తారు. మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు రెండు పాయింట్స్ లభిస్తాయి. ఈ సారి ప్లే ఆఫ్స్ సమరం భిన్నంగా ఉండనుంది. గతంలో నాలుగు జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేవి. కానీ ఈసారి 8 జట్లు ప్లే ఆఫ్స్ చేరనున్నాయి. మొత్తం 12 జట్లతో లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-8లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ చేరుతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్-1 ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం లభిస్తోంది. ఐదు, 8వ స్థానం సాధించిన జట్ల మధ్య, 6వ, 7వ స్థానంలో నిలిచి నిలిచిన జట్ల మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడిస్తారు. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజేతలు ఎలిమినేటర్-1 ఆడుతాయి. ఎలిమినేటర్ 1 విజేత ఎలిమినేటర్-2 అర్హత సాధిస్తాయి. 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్‌లో ఆడుతాయి. విజేత ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఎలిమినేటర్ -2 ఆడుతుంది. ఎలిమినేటర్-2 విజేత ఎలిమినేటర్ 3కి వస్తుంది.

ఎలిమినేటర్ 3 విజేత క్వాలిఫయర్-2 ఆడుతుంది. క్వాలిఫయర్-2 విజేత ఫైనల్‌కు చేరుతుంది. విశాఖ పట్నం, జైపూర్, చెన్నై, ఢిల్లీ వేదికగా నాలుగు దశల్లో ఈ టోర్నీ జరగనుంది. లీగ్ దశలో మొత్తం 108 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రతీ మ్యాచ్ 18 మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ సారి మొత్తం 12 జట్లు తలపడుతున్నాయి. హరియాణ స్టీలర్స్, దబంగ్ ఢిల్లీ, యూపీ యోధాస్, పట్నా పైరేట్స్, యు ముంబ, జైపూర్ పింక్ పాంథర్స్, తెలుగు టైటాన్స్, పుణెరి పల్టాన్, తమిళ్ తలైవాస్, బెంగాల్ వారియర్జ్, గుజరాత్ జెయింట్స్, బెంగళూరు బుల్స్.



## భారతదేశంలో అత్యధిక వీక్షణలతో ఓర్మాక్స్ టాప్ 3 ప్లేస్ సాధించిన ఏకైక తెలుగు వెబ్ సిరీస్ 'మయసభ'

'మయసభ: రైజ్ ఆఫ్ టైటాన్స్' ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది, ఆగస్టు 11–17, 2025 వారానికి గానూ ఓర్మాక్స్ మీడియా ఓ సర్వేని వెల్లడించింది. భారతదేశంలో అత్యధికంగా వీక్షించబడిన స్ట్రీమింగ్ షోల జాబితాలో 'మయసభ' 3వ స్థానంలో ఉందని ఓర్మాక్స్ ప్రకటించింది. ఇప్పటికే ఈ సిరీస్ 2.8 మిలియన్ల వీక్షణలతో పాన్-ఇండియా వైడ్‌గా సంచలనం సృష్టించింది. భాషా సరిహద్దుల్ని చెరిపేస్తూ అన్ని ప్రాంతాల ప్రేక్షకుల్ని 'మయసభ' మెప్పిస్తోంది. ఇలాంటి రికార్డులని సృష్టించిన ఫస్ట్ తెలుగు సిరీస్ గా 'మయసభ' నిలిచింది.

దేవా కట్టా, కిరణ్ జే కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మయసభ సిరీస్‌లో కాకర్ల కృష్ణమ నాయుడు (ఆది పినిశెట్టి పోషించారు), ఎంఎస్ రామి రెడ్డి (చైతన్య రావు) ప్రయాణాన్ని అందరూ చూసి ఆశ్చర్యపోయారు. వారిద్దరి మధ్య ఏర్పడిన బంధం, స్నేహంతో వేసిన అడుగులు, వారి గమ్యం, లక్ష్యం, రాజకీయ చదరంగం ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. హిట్‌మెన్ & ప్రూడోస్ ప్రొడక్షన్స్ LLP బ్యానర్‌పై దేవా కట్టా తీసిన ఈ సిరీస్‌లో దివ్య దత్తా, సాయికుమార్, నాజర్, శత్రు, రవీంద్ర విజయ్, తాన్య రవిచంద్రన్ వంటి స్టార్ తారాగణం నటించింది.

ఉత్కంఠభరితమైన కథాంశం, డిఫరెంట్ పాత్రలు, ఇంటెన్స్ ఎమోషనల్ డ్రామాతో మయసభ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సిరీస్ ఇప్పుడు సోనీ LIVలో ప్రత్యేకంగా ప్రసారం అవుతోంది. అందరూ మెచ్చుకుంటున్న ఈ సిరీస్‌ను మిస్ అవ్వకండి.

## 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రం అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా ఉంటుంది

### దర్శకుడు మోహన్ శ్రీవత్స

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ సినిమాకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఈ మూవీలో సత్య రాజ్, ఉదయభాను, వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ మూవీ ఆగస్ట్ 29న ఆడియెన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు ఇప్పటికే అందరిలోనూ అంచనాలు పెంచేశాయి. ఈ మేరకు దర్శకుడు మోహన్ శ్రీవత్స చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..

**ఇండస్ట్రీలోకి ఎలా వచ్చారు? ఇంతకు ముందు ఏం నేర్చుకున్నారు?**
నేను సంగీతాన్ని నేర్చుకున్నా కూడా.. నాకు సినిమాలోకి రావాలని, దర్శకుడు కావాలన్నదే నా కల. ఎన్నో ఈవెంట్లలో పాటలు కూడా పాడేవాడిని. అదే నాకు ఇన్ని రోజులు తిండి పెట్టింది.

**'బార్బరిక్' కథ ఎలా ఓకే అయింది?**
నేను కథల్ని బాగా చెప్పగలను. అద్భుతంగా నెరేషన్ ఇవ్వగలను. ఈ 'బార్బరిక్' కథను నిర్మాతకు చెప్పిన వెంటనే నచ్చింది. మారుతి గారు నా కథను విని ఆశ్చర్యపోయారు. నా నెరేషన్‌తోనే ఆయన నన్ను నమ్మేశారు.

**మారుతి గారి సపోర్ట్ ఎలా ఉండేది?**
మారుతి గారి జానర్‌లో ఉండే సినిమా కాదిది. కానీ ఈ కథను నేను పర్‌ఫెక్ట్‌గా నెరేట్ చేశాను. ఆ తరువాత యాభై శాతం షూటింగ్ చేశాను. 'మహారాజా' స్క్రీన్ ప్లే, టెంప్లెట్‌లో ఈ మూవీ ఉంటుంది. ఆ మూవీ తరువాత మారుతి గారు మా 'బార్బరిక్'ను ఎక్కువగా నమ్మారు.

**సత్య రాజ్ గారి పాత్ర, ఆయన సహకారం ఎలా ఉండేది?**
బార్బరికుడు త్రిబాణంతో కురుక్షేత్రంను ఆపగలరు. అలాంటి బార్బరికుడిని కృష్ణుడు ఓ వరం అడిగి యుద్ధాన్ని



జరిగేలా చేస్తారు. నార్త్‌లో బార్బరికుడు ఫాలోయింగ్ చాలా ఉంటుంది. సత్య రాజ్ గారు బార్బరికుడిలా కొన్ని చోట్ల కనిపిస్తారు. మేకప్ విషయంలో ఆయనను చాలా కష్టపెట్టాను.

**'బార్బరిక్' చూసిన తరువాత మారుతి గారు ఏమైనా సలహాలు ఇచ్చారా?**
'రాజా సాబ్' షూటింగ్‌లో మారుతి గారు బిజీగా ఉన్నా కూడా మా 'బార్బరిక్' మూవీ కోసం చాలా పని చేశారు. మాకు ఎన్నో ఇన్ పుట్స్ ఇచ్చారు. ఆయన సహకారం నేను ఎప్పుడూ మర్చిపోలేను.

**ఉదయభాను గారి పాత్ర ఎలా ఉండబోతోంది?**
'బార్బరిక్' కథలో చాలా లేయర్స్ ఉంటాయి. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలకే మైథలాజికల్ టచ్ ఇచ్చాను. 'బార్బరిక్' కంటెంట్ బేస్డ్ మూవీ. ఇందులోని ప్రతీ పాత్రకు భిన్న పార్శ్వాలు ఉంటాయి. సత్య రాజ్ గారు, ఉదయభాను గారు, వశిష్ట గారు ఇలా అందరూ అద్భుతంగా నటించారు.

**'బార్బరిక్' కోసం ఇన్ ఫ్యూజన్ బ్యాండ్‌ను ఎందుకు తీసుకున్నారు?**
నాకు మ్యూజిక్ మీద టచ్ ఉంది. ఆ విషయంలో ఆడియెన్స్ పల్స్ నాకు తెలుసు. ఇన్ ఫ్యూజన్ బ్యాండ్‌తో నాకు మంచి బంధం ఉంది. మాకు అద్భుతమైన పాటలు ఇచ్చారు. ఆర్ఆర్ కూడా అదిరిపోతుంది. కొత్తగా ఉండాలనే ఇలా బ్యాండ్‌ని తీసుకున్నాను.

**'బార్బరిక్' విషయంలో నిర్మాత విజయ్ గారి సహకారం ఎలా ఉంది?**
'బార్బరిక్' సబ్జెక్ట్‌కి తగ్గట్టుగా నిర్మాత విజయ్ పాల్ రెడ్డి గారికి ఓ బడ్జెట్ ఇచ్చాను. మారుతి గారు కూడా మాకు చాలా సపోర్ట్ చేశారు. మా నిర్మాత విజయ్ గారు ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా మాకు అండగా నిలిచారు.

**'బార్బరిక్' సినిమా ఎలా ఉంటుంది? ఎలాంటి సందేశాన్ని ఇవ్వబోతోన్నారు?**
'బార్బరిక్' చిత్రంలో హీరో, విలన్ అని ఉండరు. అన్ని పాత్రల్లో అన్ని యాంగిల్స్ ఉంటాయి. అన్ని పాత్రల్లోనూ అంతర్గత యుద్ధం జరుగుతుంటుంది. ఈ మూవీతో మంచి సందేశాన్ని ఇవ్వాలని అనుకుంటున్నాను. తెలిసో తెలియకో అందరం తప్పులు చేస్తుంటాం. అన్ని ఎమోషన్స్‌ను కంట్రోల్‌లో పెట్టుకునే వాడు గొప్ప మనిషి అని చెప్పదల్చుకుంటున్నాను. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా అందరినీ అలరించేలా మా చిత్రం ఉంటుంది.



## ఎమోషనల్‌గా కట్టి పడేసే 'బ్యూటీ' టీజర్.. సెప్టెంబర్ 19న గ్రాండ్ రిలీజ్

మంచి యూత్ ఫుల్ లవ్ స్టోరీకి, ఫాదర్ ఎమోషన్, మిడిల్ క్లాస్ టచ్ ఇస్తే ఎలా ఉంటుందో 'బ్యూటీ' సినిమా చూపించబోతోంది. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వం వహించిన 'బ్యూటీ' చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కుమార్ బన్సాల్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు ఇలా అన్నీ కూడా అంచనాలు పెంచేశాయి.

తాజాగా ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. 'కన్నా మన పేరెంట్స్‌కి మన మీద ప్రపంచాన్నే కొనిచ్చేయాలన్నంత ప్రేమ ఉంటుంది' అనే డైలాగ్‌తో ఆరంభించిన టీజర్ ఎంతో ఆహ్లాదకరంగా అనిపించింది. 'బ్యూటీని కన్నావ్ అమ్మా నువ్వు' అంటూ హీరోయిన్ పరిచయం, 'ఆ బైక్ ఎంత ఉంటుందంటావ్?.. మన కారు సంవత్సరం ఈఎంఐ ఎంత ఉంటుందో.. ఆ బైక్ అంత ఉంటుంది' అనే డైలాగ్‌తో మిడిల్ క్లాస్ కలల్ని, కష్టాల్ని చూపించారు. 'అలేఖ్య కనిపించడం లేదండి' అనే డైలాగ్, ఆ తరువాత వచ్చిన సీన్లతో కథలోని ఇంటెన్స్, సంఘర్షణను చూపించారు.

'కూతురు అడిగింది కొనిచ్చేప్పుడు వచ్చే కిక్కు ఓ మధ్య తరగతి తండ్రికే తెలుస్తుంది.. తన కోసం కొంచెం కష్టపడాలి.. పడతాను' అంటూ టీజర్ చివర్లో వచ్చిన ఎమోషనల్ డైలాగ్ ఈ మూవీ కథ ఏంటో చెప్పేస్తుంది. ఇక ఈ ఎమోషనల్ టీజర్ ఆడియెన్స్‌ను కదిలించేలా ఉంది. ఇక ఈ టీజర్‌లో విజయ్ బుల్గానిన్ ఆర్ఆర్ అందరినీ కదిలించేలా ఉంది. శ్రీ సాయి కుమార్ దారా ఇచ్చిన విజువల్స్ ఎంతో బ్యూటీఫుల్‌గా ఉన్నాయి.

ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య 'బ్యూటీ చిత్రంతో ఆకట్టుకునేలా ఉన్నారు. చూస్తుంటే చాలా ఇంటెన్స్ ఉన్న పాత్రను పోషించినట్టుగా కనిపిస్తోంది. ఇక ఈ చిత్రంలో నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు పోషించిన పాత్రలకు మంచి ఇంపార్టెన్స్ ఉందని అర్థం అవుతోంది.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేశారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్షన్: బేబీ సురేష్ భీమగాని, ఎడిటింగ్: ఎస్‌బి ఉద్ధవ్. ఈ ఏడాదిలో రాబోతోన్న క్రేజీ ప్రాజెక్టుల్లో 'బ్యూటీ' కూడా ఒకటి కానుంది. ఈ సినిమాకు బి.ఎస్. రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

## సుందరకాండ' ఫ్యామిలీతో కలసి ఎంజాయ్ చేసే క్లీన్ ఎంటర్‌టైనర్: డైరెక్టర్ వెంకటేష్ నిమ్మలపూడి

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (SPP) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సుందరకాండ ఐడియా ఎలా జనరేట్ అయింది?**
-నాకు ఫ్యామిలీ కథలు ఇష్టం. కలిసుందాం రా నా ఫేవరెట్ సినిమా. అలాంటి ఒక క్యూట్ ఫ్యామిలీ స్టోరీ చేయాలని ఉండేది.
-రోహిత్ గారితో నాకు ఎనిమిదేళ్ల జర్నీ వుంది. నా ఫస్ట్ సినిమాని క్యూట్ ఫ్యామిలీ లవ్ స్టోరీ గా చేద్దాం అనుకున్నాను. అప్పుడు ఈ ఆలోచన వచ్చింది. రోహిత్ గారికి చెప్పాను. కథ రాసి పంపించాను. ఆయన చదివి ఇంప్రెస్ అయ్యారు. అలా ప్రాజెక్టు మొదలైంది.

**హీరో క్యారెక్టర్ రాయడానికి ఏదైనా ఇన్స్పిరేషన్ ఉందా?**
-అందరి ఇన్స్పిరేషన్ ఉంది (నవ్వుతూ). 30 దాటాక పెళ్లి కాకపోవడమే పెద్ద పంచాయతీ అనుకుంటే, ప్రత్యేకమైన క్వాలిటీలు వెతుక్కోనే పర్సన్ ఉంటే ఎలా ఉంటుంది, వాళ్ళ ఇంట్లో పరిస్థితి ఎలా ఉంటుంద నేదనే ఆలోచన నుంచి వచ్చింది.

**మీరు ఇండస్ట్రీలో ఎవరి దగ్గరైనా వర్క్ చేశారా?**
-పవన్ సాధినేని గారి దగ్గర ఒక వెబ్ సిరీస్ చేశాను. సాగర్



కే చంద్ర, పల్నాటి సూర్య ప్రతాప్ గారి దగ్గర రైటింగ్ లో చేశాను. వీర భోగ వసంతరాయులు సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్ గాపని చేశాను. అలాగే నేల టికెట్ సినిమాకి అప్రెంటిస్ గా చేశాను.

**సుందరకాండ టైటిల్ గురించి చెప్పండి? దీనికి రామాయణంతో లింక్ ఉందా?**
-రామాయణంలో హనుమంతుడు సీతమ్మ వారి దగ్గరికి వెళ్లి రాముల వారిచ్చిన ఉంగరాన్ని చూపించే ఘట్టం సుందరకాండ. అదొక సెలబ్రేషన్. అయితే సెలబ్రేషన్ కి ముందు ఎన్నో సవాళ్లు వున్నాయి. హనుమంతులవారు ఎన్నో ఎఫర్ట్స్ పెట్టారు. అలా మా హీరో కూడా ఒక విషయాన్ని ఎచీవ్ చేయాలనుకుంటారు. దానికి ఆయన పెట్టే ఎఫెర్ట్స్ ఎమిటనేది కథ. అలా సుందరకాండ అనే టైటిల్ పెట్టడం జరిగింది. ఇది పాజిటివ్ టైటిల్. రామాయణం నాకు చాలా ఇష్టం. ఆ టైటిల్ కూడా అలా కలిసి రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**రోహిత్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
-నేను రోహిత్ గారితోనే ఎనిమిదేళ్ళుగా ట్రావెల్ చేస్తున్నాను. ఈ స్క్రిప్ట్ బిగినింగ్ నుంచి చివరి వరకు ఆయన సపోర్ట్ వుంది. మేము ఒక ఫ్యామిలీలానే వుంటాం.

**ఈ సినిమా కోసం శ్రీదేవి విజయ్ కుమార్ ని ఎంపిక చేయడానికి కారణం?**
-రెండు డిఫరెంట్ ఏజ్ గ్రూపున్న లవ్ స్టోరీ ఇది. రోహిత్ గారి కంటే ఏజ్ గా కనిపించాలి అదే సమయంలో బ్యూటిఫుల్ గా ఉండాలి. అలాంటి అమ్మాయి కోసం వెతుకుతున్నప్పుడు శ్రీదేవి విజయ్ కుమార్ గారిని అనుకున్నాను.

## ఘాటి'లో చేసిన క్యారెక్టర్ కెరీర్ లో ఐకానిక్ రోల్ అవుతుంది

### సినిమా ఖచ్చితంగా అందరినీ అలరిస్తుంది: యాక్టర్ చైతన్య రావు

క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. UV క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఈ చిత్రంలో చైతన్య రావు కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపధ్యంలో యాక్టర్ చైతన్య రావు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఘాటిలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది? ఈ ప్రాజెక్టులోకి ఎలా ఎంటరయ్యారు?**
-ప్రొడ్యూసర్ రాజీవ్ గారు కాల్ చేసి క్రిష్ గారిని కలవమన్నారు. క్రిష్ గారు కథ చెప్పారు. అద్భుతంగా ఉంది. తర్వాత నా క్యారెక్టర్ గురించి చెప్పారు. అసలు ఆ క్యారెక్టర్‌లో నన్ను ఎలా ఊహించుకున్నారో అర్థం కాలేదు. చాలా సీరియస్ అండ్ వైలెంట్ రోల్. లుక్ కోసం చాలా టైం పట్టింది. దాదాపు రెండు రోజులపాటు రకరకాల లుక్స్ ట్రై చేసాము. ఫైనల్‌గా ఈ లుక్‌ని ఫైనల్ చేసాము.

**ఫస్ట్ టైం విలన్‌గా చేస్తున్నారు కదా ఎలా అనిపించింది?**
-ఇది రెగ్యులర్ విలన్‌లాగా ఉండదు. డైరెక్టర్ క్రిష్ గారు ఇందులో నేను విలన్‌లాగా చూడట్లేదు. ఒక మెయిన్ క్యారెక్టర్‌లాగే చూస్తున్నాను అని చెప్పారు. ఈ సినిమాలో నాది రోల్ చాలా కీలకంగా ఉంటుంది. గుర్తుండిపోయే క్యారెక్టర్. ఇదొక ఐకానిక్ క్యారెక్టర్ అవుతుందనే నమ్మకం ఉంది.

-క్రిష్ గారు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. ఇందులో నాకు ఒక మ్యానరిజం ఉంటుంది. ఒక యాక్టర్‌గా నా వైపు నుంచి కొన్ని ఆలోచనలు చెప్పాను. అలాగే క్రిష్ గారు చాలా ఇన్‌పుట్స్ ఇచ్చారు. క్యారెక్టర్ చాలా అద్భుతంగా వచ్చింది.



**ఘాట్స్‌లో షూట్ చేయడం ఎలా అనిపించింది?**
-ఈ సినిమాని ఈస్ట్రన్ ఘాట్స్‌లో షూట్ చేసాము. అక్కడ షూట్ చేయడం చాలా చాలెంజింగ్. ఇందులో ఒక జలపాతం సీన్ ఉంది. ఆ సీన్ చేయడం చాలా రిస్కీ. అదో ఎక్స్ట్రార్డినరీగా వచ్చింది. అనుష్క గారు చాలా రిస్క్‌తో ఆ సీక్వెన్స్ చేశారు. అది మీరు చూసినప్పుడు చాలా థ్రిల్ అవుతారు.

**క్రిష్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
-క్రిష్ గారితో వర్క్ చేయాలని అందరికీ ఉంటుంది. నాకు ఈ సినిమాతో అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన ప్రతి ఒక్కరి సజెషన్స్‌ని వింటారు. చాలా ఫ్రీడమ్ ఇస్తారు. ఈ క్యారెక్టర్‌కి నేను పర్ఫెక్ట్‌గా యాప్ అవుతానని ఆయన బలంగా బిలీవ్ చేశారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని భావిస్తున్నాను.

**ఫస్ట్ టైం విలన్ రోల్ చేయడం ఎలా అనిపించింది?**
-ఈ రోజుల్లో విలన్ హీరో అన్నీ రోల్స్‌ని ఆడియన్స్ సమానంగా ఆదరిస్తున్నారు. యాక్టర్‌గా అన్ని క్యారెక్టర్లు చేయాలని ఉంటుంది. సత్యదేవ్, ఫహద్ ఫాజిల్ అన్ని రకాల పాత్రలు చేస్తున్నారు. నేను కూడా ఆ స్పేస్‌లోనే చూస్తున్నాను.

**అనుష్క గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
-ఫస్ట్ నమ్మబుద్ధి కాలేదు. నేను అనుష్క గారికి చాలా పెద్ద ఫ్యాన్‌ని. చింతకాయల రవి నా ఫేవరెట్ సినిమా. ఆ సినిమాని 30 సార్లు చూసి ఉంటాను. ఆమె బిగ్ లేడీ సూపర్ స్టార్. వెరీ స్వీట్ పర్సన్. అనుష్క గారితో వర్క్ చేయడం వండర్‌ఫుల్ ఎక్స్పీరియన్స్. అనుష్క గారిని లైఫ్‌లో ఒకసారి చూస్తే చాలు అనుకున్నాను. అలాంటిది కలిసి నటించడం అనేది వెరీ మెమొరబుల్.

**ఈ సినిమాలో విజువల్స్ ఎలా ఉండబోతున్నాయి?**
-మనోజ్ వండర్‌ఫుల్ టెక్నీషియన్. అద్భుతమైన విజువల్స్ ఇచ్చాడు. ఈ సినిమా తర్వాత అతనికి ఇంకా అద్భుతమైన అవకాశాలు వస్తాయి.
అలాగే మ్యూజిక్ డైరెక్టర్ సాగర్ నాగవల్లి కూడా వండర్‌ఫుల్ మ్యూజిక్ ఇచ్చాడు. విజువల్స్ మ్యూజిక్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటాయి.

**యూవీ క్రియేషన్స్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
-యూవీ లో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. వాళ్లు పెద్ద స్టార్స్‌ని చూసుకున్నట్టు చూసుకుంటారు. వాళ్ల ట్రీట్మెంట్ చాలా అద్భుతంగా ఉంటుంది. యాక్టర్స్‌ని దేవుళ్లులాగా చూస్తారు. చాలా గొప్ప ప్రొడ్యూసర్స్.

**కొత్తగా ప్రాజెక్ట్స్ సైన్ చేసారా?**
-మయసభకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఘాటి ఇప్పుడు రిలీజ్ కాబోతుంది. ఈ రెండు కూడా నా కెరీర్‌లో బిగ్గెస్ట్ పిల్లర్స్‌లాంటి ప్రాజెక్ట్స్. డైరెక్టర్ క్రిష్ గారు, దేవాకట్ట గారు ఇద్దరూ ఒకటే మాట చెప్పారు. ఈ రెండు ప్రాజెక్ట్స్ బయటకు వచ్చేంతవరకు కొత్త సినిమాల గురించి ఆలోచించవద్దు అన్నారు. ఈ సినిమాల తర్వాత కచ్చితంగా నా కెరీర్ మరో మలుపు తిరుగుతుందని చెప్పారు. వాళ్లు చెప్పింది నిజమౌతుంది.

-ప్రస్తుతం క్రాంతి మాధవ్ గారితో ఒక సినిమా చేస్తున్నాను. దీంతోపాటు ఇంకొన్ని కథలు కూడా రెడీగా ఉన్నాయి. త్వరలోనే వాటికి సంబంధించిన అనౌన్స్‌మెంట్స్ వస్తాయి.

## సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న "లిటిల్ హార్ట్స్" మూవీ

"90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజీ బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో




నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.
ఈ సినిమా సెప్టెంబర్ 12న రిలీజ్ కావావాల్సి ఉండగా..ఒక వారం ముందుగానే 5వ తేదీనే థియేటర్స్ లోకి తీసుకొస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా కొత్త రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా మూవీ టీమ్ స్పందిస్తూ ప్రేక్షకులను నవ్వించేందుకు ముందుగానే వస్తున్నాం అని తెలిపారు. ఇటీవలే రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. థియేటర్స్ లోనూ ఇదే ఆదరణ దక్కుతుందని "లిటిల్ హార్ట్స్" టీమ్ నమ్మకంతో ఉంది.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756